భారతి సచిత్ర మాసపత్రిక
* చందా వివరములు *
సంవత్సరం చందా ... 12 0 0
అర్ధ సంవత్సర చందా ... 6 0 0
విడిప్రతి ... 1 0 0
మేనేజరు, భారతి,
మద్రాసు-1.

ఆంధ్రపత్రిక

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ వారి
"బసంత కుసుమాకర రస"
యెల్లప్పుడు వాడండి.
అతిమూత్రము, ఇతరమూత్రసంబంధమైన వ్యాధులకు, మూత్రాశయ వ్యాధులకు ఔషధము పనిచేయగలదు. వృద్ధాప్యపు విస్సత్తువకు వాడదగ్గ ఔషధము కూడా.
కవిరాజ్
ఎన్ ఎన్. సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
18/1,19,లోయర్ చిత్పూర్ రోడ్,కలకత్తా-1.

THE ANDHRA-PATRIKA - MADRAS. సంపుటం 43. సంచిక 235 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO బుధవారం 28-11-1956 Reg. No.M. 1118 6 పేజీలు 1 అణా

సయిద్ రేవు కు మళ్ళీ శత్రుసేనలరాక

సమితిపట్ల బ్రిటన్ ఫ్రాన్సుల నిర్లక్ష్యం

కైరో, నవంబరు 26: ఈజిప్టు భూభాగంనుండి విదేశ సైన్యాలు తక్షణమే వైదొలగాలని సమితి తీర్మానించినా, సయిద్ రేవులోనికి బ్రిటన్, ఫ్రాన్సుల అదనపు దళాలు దిగుతున్నాయని ఈజిప్టు సమాచార శాఖ ప్రకటించింది.

సమితి తీర్మానాన్ని పాటించకుండా శత్రువులు కొత్తగా మరికొన్ని బలాలను సయిద్ రేవులోనికి దింపుతున్నారని. ఈ విషయాన్ని ప్రపంచ రాజ్యాల దృష్టికి తీసికొనిపోవాలని ఈజిప్టు భావిస్తోందని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

బ్రిటిష్ పత్రికలలో వార్తలు

లండన్, నవంబరు 26: సైన్యాలను వెంటనే ఉపసంహరించమని సమితి మూడవసారు హెచ్చరించినా లెక్కచేయకుండా సయిద్ రేవులోనికి అదనపు దళాలు దిగుతున్నాయని ఒక బ్రిటిషు పత్రికా విలేఖరి తెలియజేశాడు.

సయిద్ రేవునుండి విలేఖరి పంపిన వార్తలను 'డైలీ హెరాల్డు' ఈ విధంగా ప్రచురించింది. "సయిద్ లో యిప్పటికే ఉన్న సైన్యాలకు తోడుగా ఒక ఫ్రెంచి టాంక్ దళం ఈ శుక్రవార (ఆదివారం) వచ్చి చేరింది. సయిద్ రేవునుండి వైదొలగుతున్న బ్రిటిషు జట్టును మాసే పరుయంలో ఈ ఫ్రెంచిదళం తీరారేవు తీరానికి వచ్చింది."

"సిరియాలోనికి రష్యన్ విమానాలు, ఆయుధాలు దిగుమతుల్లో సయిద్ రేవులోని బ్రిటిషు, ఫ్రెంచి సైనికోద్యోగులు కలవరం చెందుతున్నారు. బ్రిటిష్ సైన్యాలు సిరియాలో ఉన్న పచ్చిక మైదానాలలో బస చేస్తున్నాయి."

ఈ వార్తలను పైపత్రిక మొదటి పుటలో ప్రముఖంగా ప్రకటించింది. "సూయజ్ కు క్రొత్త దళాలు: సయిద్ రేవుకు ఫ్రెంచి టాంకుల ధారాపాతం" అనే శీర్షికతో ఈపత్రిక ఈవార్తలను ప్రచురించింది.

సమితి కార్యాలయం నుండి వస్తున్న వార్తలు కూడా ఇందుకు అనుగుణంగానే ఉన్నాయి. సూయజ్ కాలువ మరమ్మతు పనిని మాత్రమే చేయడానికి అంగీకరించారని అయితే ఇంకా ఉత్పత్తి కార్యక్రమం ప్రారంభించలేదని తెలిసింది. ముడిపదార్థాలు, బొగ్గు, విద్యుచ్ఛక్తి కొరతగా వున్నందున మిగతా ఫ్యాక్టరీలలో పరిస్థితికూడా యిలాగేవున్నది.

శ్రీ పెద్దూ పనుపుపైవచ్చిన భారతీప్రతినిధి శ్రీ భోస్లా నేడు కదాన్‌తోను, ఇతరమంత్రులతోను చర్చించారు.

మాస్కోలో భారతరాయబారి శ్రీ కె. పి. యస్. మీనన్ తిరువాత ఇక్కడికి వస్తారు. ప్రస్తుతం అస్వస్థులుగా నున్నందున ఆయన రాలేకపోయారు.

నాజ్‌బందువుల వాదన

బెల్‌గ్రేడ్‌లోని పార్టిసాన్ కార్యాలయం నేడు నాజ్‌బంధువుల విజ్ఞప్తి ప్రతిని ప్రచురించింది తొమ్మిదిమంది బంధువులు యీవిజ్ఞప్తిని బుడాపెస్ట్‌లోని విదేశీరాయబారి కార్యాలయాలకు అందజేశారు. అందులో యిలా వున్నది.

"తమ కోరికపై పశ్చిమ నాజ్ నుమేనియా వెళ్ళిపోయినట్లుబుడాపెస్ట్ రేడియో చేసిన ప్రకటన మాకు ఆశ్చర్యాన్ని కలిగించింది. ఆయన అలా కోరివుండడని మాగట్టినమ్మకం. అసలు దేశం వదలిపోవాలని అంతిమంగా ఎందుకు కోరికకలుగుతుంది? కారణం మాకేమీ కనిపించదు."

దారపాగాకుపై పన్ను తగ్గించే సూచన

గుంటూరు, నవంబరు 26: విక్రయ ద్రవ్యాన్ని ఎక్కువగా సంపాదించి పెడుతున్న దారపాగాకును అత్యవసర వస్తువుల జాబితాలో చేర్చి రాష్ట్ర ప్రభుత్వం వేస్తున్న పన్నులభారాన్ని తగింపచేస్తామని వాణిజ్యశాఖామంత్రి శ్రీ మెహర్‌చంద్ ఖన్నా తమకు హామీ ఇచ్చినట్లు శ్రీ మద్ది సుదర్శనం చెప్పడం జరిగింది.

శ్రీ సుదర్శనం భారత వాణిజ్య సంఘానికి అధ్యక్షుడు. ఇటీవల ఆయన పొగాకు ఎగుమతి సలహా సంఘ సభ్యుడుగా ఢిల్లీ వెళ్ళి ఇతర సభ్యులతోపాటు వాణిజ్యమంత్రితో చర్చలు జరిపారు.

ఎగుమతిఅయ్యే పొగాకు మీద అమ్మకపుపన్ను, కొనుగోలు పన్ను విధించేటప్పుడు రాష్ట్రప్రభుత్వం కాస్త తక్కువగా వేసేటట్లు చెయ్యవలసిందిని వాణిజ్యశాఖ అధికారులకు సలహా ఇస్తామని శ్రీ మెహర్‌చంద్ అన్నారట.

ఆంధ్ర - మద్రాసు ఎల్లలు

డిశంబరు 10 న పటాస్కర్ రాక

మద్రాసు, నవంబరు 27: ఆంధ్ర మద్రాసు సరిహద్దు తగాదా సమస్యను పరిష్కరించటానికి మధ్యవర్తిగా నియమితులైన కేంద్ర ప్రభుత్వ మంత్రి శ్రీ ఎచ్. వి. పటాస్కర్ డిశంబరు 10 వ తేదీ ప్రాంతాన మద్రాసుకు రావడం నిశ్చయమని ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ యివాళ చెప్పారు. అపుడు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికూడా యిక్కడకు వస్తారని, కేంద్ర మంత్రి మధ్యవర్తిత్వం క్రింద ఉభయ ప్రభుత్వాల మంత్రులు మధ్య జరిగే చర్చలు మొదట అనధికార చర్చలుగానే ఉన్నప్పటికీ ఆ విషయాలు కేంద్ర ప్రభుత్వపు ఆమోదం పొందడంతో ప్రభుత్వాధికార నిర్ణయం అవుతాయని ఆయన అభిప్రాయం సూచించారు.

కలకత్తాలో అఖిలభారత కాంగ్రెస్ మహాసభ సమావేశం సందర్భమున మద్రాసు - ఆంధ్ర ముఖ్యమంత్రులు కేంద్ర కేంద్ర వ్యవహారశాఖ మంత్రి శ్రీ గోవిందవల్లభపంత్ సమక్షంలో యీ సరిహద్దు తగాదాను అన్యోన్యముగా పరిష్కరించ చేసుకోటానికి మధ్యవర్తి నియామకం ఏర్పాటును ఒప్పుకున్నందునే యీ సమస్యను ప్రాంతీయకుండెలి ఆలోచనకు బదిలీ ప్రసక్తిలేదు అని ఆయన చెప్పారు.

గోదావరిజలాల వినియోగం

గోదావరిలోని అదనపు నీరును మద్రాసు రాష్ట్రం ఉపయోగానికి మరల్చడం గురించిన చర్చలను సహా శ్రీ నీలం సంజీవరెడ్డి ఇక్కడికి వచ్చినప్పుడు తాము ఆయనతో కూడి స్తామని కూడా శ్రీ కాదార్ అన్నారు. ఈనాటి అదనపు జలాల వినియోగం విషయమై ఒప్పందం కుదిరితే ఆతరువాత ప్రాజెక్టు పరిశీలనకు ఇంజనీర్ల నియామకం జరుగుతుందని ఆయన చెప్పారు. ప్రాజెక్టు ఖర్చులు నీటివినియోగం దామాషా మేరకు ఉభయ ప్రభుత్వాలు భరించవచ్చని అన్నారు.

రష్యా సేనలు ఇంతలో పోవు

కార్మికులకు హంగరీ ప్రధాని జవాబు

బుడాపెస్ట్, నవంబరు 26: "విప్లవ వ్యతిరేక మూకలు" శాంతి, క్రమశిక్షణ ఏర్పడే వరకు రష్యన్ సైన్యాల ఉపసంహరణకు చర్చలు గాని, ప్రభుత్వ విస్తరణగాని జరగదని ప్రధాని కదార్ గత రాత్రి రేడియోలో చెప్పారు.

సమ్మెను కొనసాగించడం అలవకతనకు మంచిగన్న కీడే ఎక్కువ జరుగుతుందన్న విషయంతో తిరిగి పనిలో ప్రవేశించదలచినట్లు కార్మిక ప్రతినిధులు చెప్పారు విరంతా భవిష్యత్ కార్యక్రమ నిర్ణయానికి నేడు సమావేశమైనారు. రాజకీయ పరిస్థితి గురించి ముఖ్యంగా కదార్‌తో చర్చించదలచినట్లు వీరు తెలిపారు. ఆయన ఇంకా ప్రధాని కావాలని తాము కోరుతున్నామని, అయితే ఒక పార్టీ స్వయంగా మాట్లాడినతరువాతే ఆయనంతట ఆయన ఆ గౌరవ ప్రధానిపదవిని వద్దంటే ఒప్పుకుంటామని చెప్పారు.

సెపెల్ అనే పెద్ద పారిశ్రామిక కేంద్రంవద్ద 10 వేలమంది కార్మికులు పోగై ఉక్కు ఇనుము ఫ్యాక్టరీలో మామూలుగా అవసరమయ్యే పనిని మాత్రమే చేయడానికి అంగీకరించారని అయితే ఇంకా ఉత్పత్తి కార్యక్రమం ప్రారంభించలేదని తెలిసింది. ముడిపదార్థాలు, బొగ్గు, విద్యుచ్ఛక్తి కొరతగా వున్నందున మిగతా ఫ్యాక్టరీలలో పరిస్థితికూడా యిలాగేవున్నది.

శ్రీ పెద్దూ పనుపుపైవచ్చిన భారతీప్రతినిధి శ్రీ భోస్లా నేడు కదాన్‌తోను, ఇతరమంత్రులతోను చర్చించారు.

మాస్కోలో భారతరాయబారి శ్రీ కె. పి. యస్. మీనన్ తిరువాత ఇక్కడికి వస్తారు. ప్రస్తుతం అస్వస్థులుగా నున్నందున ఆయన రాలేకపోయారు.

దాల్మియా పై అభియోగం

న్యాయస్థానంలో దాఖలు

న్యూఢిల్లీ, నవంబరు 26: భారత భీమాసంస్థ ద్రవ్యాన్ని సుమారు రు 3 కోట్ల వరకు కొంకర్యం చేయటానికి ప్రయత్నించారనే కారణంగా, సేట్ రామకృష్ణదాల్మియా, యింకా ఎనిమిదిమందిపై యివాళ డిప్యూటీ కమిషనర్ న్యాయస్థానంలో అభియోగం దాఖలు చేశారు.

భారత ప్రత్యేక పోలీసుశాఖ ప్రధాన డైరెక్టర్ శ్రీ ఆర్. యల్. మెహతా 12 పుటల నేరారోపణ పత్రాన్ని దాఖలుచేస్తూ దాల్మియా ప్రభృతులపుట 1958 సెప్టెంబర్ నాటిదనీ, అప్పుడు యీతొమ్మిదిమంది నిందితులు పై మొత్తాన్ని 88 చెక్కుల ద్వారా సంగ్రహించారనీ, చెప్పారు.

నేరారోపణలు తిరుగుబాటానికి బలంగా రెండు బందలమంది పోలీసుల జాబితాను 4250 పత్రాలను, న్యాయస్థానంలో దాఖలు చేశారు.

సేట్ దాల్మియాను 1955 అక్టోబర్‌లో అరెస్టుచేసి జామీనుమీద విడుదల చేసిన సంగతి పాఠకులకు విదితమే.

బుద్ధజయంతి ఉత్సవాల్లో పాల్గొనడానికి బర్మా మంత్రి ప్రధాని శ్రీ ను, శ్రీమతి ఆంగ్ సాన్ నవంబరు 28 న ఢిల్లీకి వచ్చినప్పుడు శ్రీ నెహ్రూ స్వాగతమిచ్చారు.

సమితి సైన్యాల పోషణ ఖర్చు

ప్రత్యేకనిధిఏర్పాటుకు సమితి ఆమోదం

ఆరంభ వ్యయంక్రింద 1 కోటి డాలర్లు మంజూరు

న్యూయార్క్, నవంబరు 26: ఈజిప్టులో సమితి దళ పోషణ నిమిత్తం ప్రాథమిక ఖర్చులకు ఒక కోటి డాలర్లతో ఒక ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని కార్యదర్శి శ్రీ హామర్ షెల్డ్ ప్రతిపాదించగా సమితి సర్వసభ్య సమావేశం అందుకు ఆమోదించింది

అంతర్జాతీయ దళానికి అయ్యే ఖర్చు వంతటినీ దురాక్రమణ దారులైన బ్రిటన్, ఫ్రాన్స్, ఇజ్రాయిల్ ప్రభుత్వాలు భరించాలనీ, ఇందుకల్లా ఈ తీర్మానాన్ని వ్యతిరేకిస్తున్నామనీ సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ దిమిత్రి షెపిలోవ్ ప్రకటించారు.

సమితి సాధారణ బడ్జెటుతో సంబంధం లేకుండా, సమితిదళ నిర్వహణ, ప్రారంభిక ఖర్చులకు కోటి డాలర్లతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని శ్రీ హామర్ షెల్డు సమితిని కోరారు. ఈ నిధికి విరాళాలు వచ్చేవరకూ అత్యావసర ఖర్చులకు సమితి నిధినుండి ఖర్చుచేయడానికి ఈ తీర్మానం శ్రీ హామర్ షెల్డుకు అధికారం ఇస్తోంది.

వివిధ దేశాల పరాళాలు

సమితి నిధికి వివిధ దేశాలు ఇస్తున్న విరాళాలలో కే ప్రత్యేక నిధికి కూడా ఆయా దేశాలు విరాళాలు ఇవ్వాలని సమితి కార్యదర్శి నివేదికలో సూచించారు.

ఈ తీర్మానానికి అనుగుణంగా 52 ఓటు, ప్రతికూలంగా 9 ఓట్లు వచ్చాయి 18 దేశాలు తటస్థంగా ఉన్నాయి ఐదు దేశాలు ఓటింగులో పాల్గొనలేదు. సోవియట్ వర్గానికి చెందిన దేశాలన్నీ తీర్మానానికి ప్రతికూలంగా ఓటు చేశాయి. కంబోడియా, సోస్రాయిలు, క్యూబా, ఈక్వెడార్, హాండ్యూరాస్, గాటిమాలా, ఇజ్రాయిల్, లక్సెంబర్గు, మెక్సికో, నికరాగో, పెరుగ్వే, టర్కీ, దక్షిణాఫ్రికా దేశాలు తటస్థంగా ఉన్నాయి.

కొలంబో సరమ్మతులకు శీఘ్రంగా ఏర్పాటు చేయడానికి సమితి కార్యదర్శికి అధికారం ఇచ్చే తీర్మానాన్ని సమితి ఆమోదించింది.

ఈజిప్టుపై సమితికి బ్రిటన్ పిర్యాదు

లండన్, నవంబరు 26: ఈజిప్టు నుండి బ్రిటిషు ప్రజలను బహిష్కరించాలన్న ఈజిప్టుప్రభుత్వ అభిప్రాయంపై సమితి కార్యదర్శికి బ్రిటన్ నివేదించింది కౌన్సిల్ సభలో విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ అలెక్ నోబుల్ ప్రకటించారు.

ఈజిప్టు చర్యపట్ల సాధ్యమైనంత తీవ్రంగా నిరసన తెలియజేశామనీ, సమితిలోని ఈజిప్టు విదేశాంగమంత్రికి బ్రిటిషు విదేశాంగమంత్రి శ్రీ లాయిడ్ కూడా నిరసన తెలియజేశారనీ ఆయన తెలిపాడు. ఈజిప్టునుండి అందిన పై సమాచారానికి బ్రిటిషు ప్రభుత్వం ఆశ్చర్యం చెందిందట బ్రిటన్‌లోని ఈజిప్టు పౌరులపై ఎలాంటి నిర్బంధమూ

(4 వ పేజీ 3 కాలం చూడుడు)

భారత్ పై పాక్ పగ

దెబ్బ తీయడానికే రక్షణ ఒప్పందాలు

లీగ్ అధ్యక్షుని వెల్లడి

లాహోర్, నవంబరు 26: పాకిస్తాన్‌కు ఏకైక శత్రువయిన భారత దేశంమీదకు గురి పెట్టడానికే రక్షణ ఒప్పందాలన్నీ వర్తించేటట్లు చేయాలని పాక్ ముస్లింలీగ్ అధ్యక్షుడు సర్దార్ అబ్దుర్ రాబ్ నిష్తార్ గత రాత్రి బహిరంగసభలో ప్రసంగిస్తూ కోరారు.

ముస్లింలీగ్ కార్యకర్తల రెండు రోజుల సమావేశాలు ముగిసినఅనంతరం ఈ బహిరంగసభ జరిగింది. ఆ సభలో శ్రీ నిష్తార్ యిలా అన్నారు:

"మనకు ఏకైక శత్రువయిన భారత దేశానికి వ్యతిరేకంగా మనకు సహాయపడవలసిన వారందరితో మనం ఒప్పందాలు చేసుకోవడానికి సిద్ధమే అని కేవలం ఆత్మరక్షణ ఒప్పందాలే కాకుండా దేశానికి దెబ్బతీయడానికి అవకాశమిచ్చే ఒప్పందాలు కూడా చేసుకోవడానికి మనం సంసిద్ధమే"

బ్రిటన్‌ను వెళ్లగొట్టాలి

"బాగ్దాద్ సందిమంచి బ్రిటన్‌ను వెళ్ళగొట్టాలి. దొంగతో తెలిమిచేసే కంటె ఒంటరిగా వుండడమే మంచిది. కామన్వెల్తుతోకూడా మనసంబంధాలు తెంపుకోవాలి. ఇందుకు తగిన సమర్థత వున్నది పనిమీగా చేసుకున్న ఒప్పందానికి ఎవరయినా భిన్నంగా ప్రవర్తిస్తే మిగతావారు విడిపోవాలి"

మీర్జాను తొలగించాలి

ఖాన్ అబ్దుల్ క్యయూంఖాన్ (వాయవ్యరాష్ట్ర) మంత్రి (ప్రధాని) మాట్లాడుతూ ఈజిప్టుపై బ్రిటిష్ ఫ్రెంచి దాడిని ముక్త కంఠంతో ప్రజలు నిరసిస్తున్నా పాక్ అధ్యక్షుడు మీర్జా, ప్రధాని సురావర్దీ ఇద్దరూ బ్రిటన్ తిరుగుబాటుకాలా పుచ్చుకుని అరబ్‌ల విశ్వాసాన్ని విచ్ఛిన్నం చేసేందుకు ముస్లిం దేశాలు పర్యటించారని, మీర్జా గనుక ప్రజావాణికి లొంగక పోతే ఆయనను పదవీభ్రష్టుణ్ని చేయాలని కోరారు. విదేశాంగ విధానాన్ని కూర్చరాదన్న హామీని పుచ్చుకున్న తరువాతనే సురావర్దీని ప్రధానిగా శ్రీ మీర్జా నియమించినట్లు తెలిపారు.

దక్షిణ మండల సంఘం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధులు

హైదరాబాదు, నవంబరు 27: దక్షిణమండల సంఘానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తరపున శ్రీయుతులు సంజీవరెడ్డి, కళా వెంకట్రావు, కె. వి. రంగారెడ్డి లను నియమించారు.

ప్రభుత్వ కార్యదర్శి శ్రీ పుల్లారెడ్డి ప్రణాళికా శాఖ కార్యదర్శి శ్రీ పి. వరదరాజన్ సలహా దారులు గా వుంటారు. వీరు చర్చలలో పాల్గొనటాన్ని గాని వోటుచేసే హక్కుండదు.

ఆలస్యమే అమృతం

రాష్ట్రప్రభుత్వం కనుకు ఒరవడి

కడప, నవంబరు 26: పనులు జరపకుండా కార్యనిర్వహణ ఉద్యోగులు ఆలస్యం చేస్తున్నారని ఇటీవల జరిగిన సమావేశంలో ఉద్యోగులను పురపాలక సంఘ సభ్యులు విమర్శించారు ఆంధ్ర ప్రదేశ్ అవతరణ సందర్భంలో ఈ పట్టణంలో జరిగిన ఉత్సవాలకు పురపాలక సంఘ సభ్యులను ఆహ్వానించ లేదని ఇంతకుపూర్వపు కలెక్టరు వైఖరిని విమర్శించారు. సమావేశానికి శ్రీ మహమ్మదీ రహంతుల్లా అధ్యక్షత వహించారు.

ఇన్ని విమర్శలు జరిగినా మామూలుగా "మాది చెనుకపడిన ప్రాంతం. మాకు సహాయం అవసరమని" వాదించే అధ్యక్షుడు ఈసమావేశంలో తొణకకుండా ప్రశాంతంగా "ఏం చేద్దాం—రాష్ట్ర ప్రభుత్వ ఆర్థికస్థితులూ మన పురపాలక సంఘం మారిగానే ఉన్నది" అని చిరునవ్వుతో సమాధానం చెప్పడం గమనార్హం.

ఉద్యోగులు సరిగా పనిచెయ్యడం లేదని శ్రీ జమాల్ ఖాన్ ఇట్లా విమర్శించారు:

"పురపాలక సంఘం ఆమోదించే పనులూ, అందజాలను అమలుజరిపే దశ ఆశేదీ రావడమే రావడంలేదు. అధవా అమలు జరిపినా చాలా ఆలస్యంగా పని జరిపిస్తారు. పౌరులకు ఇదంతా చాలా అసౌకర్యం. తమకేదో ఒరగపెడ్తామని ఆశించే ప్రజల ఎదట తలవంచుకునే బదులు ఇటువంటి పరిస్థితులలో పురపాలక సంఘసభ్యత్వానికి రాజీనామా ఇవ్వడమే గౌరవంగా తోస్తోంది"

శ్రీ చల్లా లక్ష్మీనారాయణ ఇట్లా అన్నారు: "నీటి కొళాయిల పన్నును నెలకు రు 1 నుంచి రు 2 రూపాయలకు ఎక్కువ చేయవలసిందిగా ప్రభుత్వం ప్రతిపాదన చేసింది. మన పట్టణంలో ఎక్కువ మంది. పేదలు. కనుక ఇది ఆదరణ సాధ్యమైన ప్రతిపాదనకాదు రు 2 నీటి కొళాయిపన్నుగా చెలిందగల స్తోమత ఉన్నవారు అదే డబ్బుకు నీళ్లు తెచ్చేవునిసిని ఏర్పాటు చేసుకోగలరు కావాలంటే ఇప్పటిపన్నుపై మరో 8 అణాలు పెంచవచ్చు."

ఆంధ్రప్రదేశ్ అవతరణ సందర్భంలో ఈపట్టణంలో జరిగిన ఉత్సవాలకు పురపాలక సంఘ సభ్యులకు జిల్లా కలెక్టరు ఆహ్వానాలు పంపించనందుకు ఆక్షేపణ తెలియచేస్తూ శ్రీ ఎస్. కె. వెర్వానీ తెచ్చిన ప్రతిపాదనను కొంతి చర్చించి జిల్లా కలెక్టరుకూ ప్రభుత్వానికీ ఆవిషయం తెలియ చెయ్యాలని నిర్ణయించారు.

ఆహ్వానాలయితే తమకు పంపించారు కాని పురపాలక సంఘసభ్యులు హాజరాలు పంపించలేదని శ్రీ వెర్వానీ విమర్శ.

కలెక్టరుకు తెలియకుండా ఏదో పొరపాటు జరిగి ఉంటుందని అధ్యక్షుడు సమాధానం చెప్పారు.

ఐస్‌లాండ్‌తో అమెరికా ఒప్పందం

వాషింగ్టన్, నవంబరు 26: ఐస్‌లాండ్‌లోని కెఫ్లావిక్ సైనికస్థావరంపై ఉభయ ప్రభుత్వాల మధ్య తాత్కాలిక ఒప్పందం కుదిరిందని అమెరికా విదేశాంగశాఖ ప్రకటించింది. ఇందుకు ప్రతిఫలంగా అమెరికా ఆర్థిక సహాయం చేస్తుందని తెలుస్తోంది.

సూయజ్ బాగుసేత ఖర్చుబ్రిటన్ బాధ్యతే

సమితి భరించటం దుశ్చర్యకు ఆమోదమే

కృష్ణ మీనన్ హెచ్చరిక

న్యూయార్క్, నవంబరు 26: సూయజ్ కాలువ మరమ్మతులకు అయ్యే ఖర్చును సమితి భరించినట్లయితే, దురాక్రమణను ఉపేక్షించినట్లు కాగలదని సమితి సమావేశంలో భారతప్రతినిధి శ్రీ కృష్ణమీనన్ హెచ్చరించారు.

పశ్చిమాసియా పరిస్థితిపై సమితిలో నేడు చర్చ కొనసాగింది. ఈజిప్టునుండి బ్రిటను, ఫ్రాన్సు, ఇజ్రాయిల్ సైన్యాలను వెంటనే ఉపసంహరించాలన్న ఆసియా, ఆఫ్రికా రాజ్యాల తీర్మానాన్ని శనివారంనాడు సమితి ఆమోదించింది. తీర్మానం పైమిగిలినచర్చను పోమవారంనాటికి వాయిదా వేసి, శనివారం నాడు ఓటింగ్ తీసికొన్నారు.

భారత ప్రతినిధి శ్రీ కృష్ణమీనన్ మాట్లాడుతూ ఇలాఅన్నారు. "కాలువ మరమ్మతు ఖర్చులలో, సమితికి సంబంధంలేదు. ఈ ఖర్చును సమితి భరిస్తే దురాక్రమణను ఉపేక్షించినట్లే. సూయజ్ ప్రాంతంలో ఉన్న బ్రిటిషు, ఫ్రెంచి సైనికదళం కాలువ మరమ్మతు శీఘ్రంగా జరగడానికి సహాయకారిగా ఉండాలి. కాని బ్రిటను, ఫ్రాన్సు దళాలు ఉండడానికి ఈజిప్టు అంగీకరిస్తుందని అనుకోలేను."

బ్రిటను, ఫ్రాన్సుల దర్యప్తు శ్రీకృష్ణ మీనన్ తీవ్రంగా ఖండించి, అక్టోబరు 29 న పి. యస్ యస్ ద్వీపంపై ఇజ్రాయిల్ దండయాత్ర చేయడానికి, అదే రోజున ఈజిప్టులో సంప్రదింపులకు బ్రిటన్ ఫ్రాన్సులు అంగీకరించక పోవడానికి సంబంధం ఉందన్నారు. ఇజ్రాయిల్ పోరాటానికి బయలుదేరిందని తెలిస్తే, ఆ 5 వ పేజీ 4వ కాలం చూడుడు

పెద్దలమాట వినాలికదా

గోపాలరెడ్డి సమాధానం

నెల్లూరు, నవంబరు 25: "పెద్దల మాట వినాలికదా! ప్రజలమాట పాటించవలెనుగదా!" అని అన్నారు మంత్రివర్గంలో చేరే విషయమై ప్రశ్నించగా శ్రీ కొజవాడ గోపాలరెడ్డి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో అనుభవజ్ఞుడైన శ్రీ గోపాలరెడ్డి మంత్రిగా ఉండటం అవసరమని జిల్లా కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో చాలామంది అభిప్రాయపడినట్లు తెలిపారు.

శ్రీయుతులు కందుల ఓబులరెడ్డి, కల్లూరి చంద్రమౌళిగారలు నేడు ఇక్కడికి వచ్చి శ్రీ గోపాలరెడ్డితో మాట్లాడివెళ్ళారు. శ్రీ గోపాలరెడ్డి మంత్రివర్గంలో చేరేవిషయం గురించే వీరు సంప్రదింపులు జరిపినట్టు తెలిసింది.

30 న ప్రమాణం: ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాదు, నవంబరు 27: మంత్రి వర్గంలో చేరడానికి శ్రీ కొజవాడ గోపాలరెడ్డి అంగీకరించారని నిన్న సాయంకాలం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి చెప్పారు. శ్రీ గోపాలరెడ్డి ఈ నెల 30 వ తేదీ ఉదయం పదిగంటలకు మంత్రిగా ప్రమాణం స్వీకారం చేస్తారు.

పదమూడుగురు మంత్రులు అంతకుపూర్వమూడగం కాదు కనుక తరువాత మరొక మంత్రిని తీసుకొంటామని కూడా ముఖ్యమంత్రి చెప్పారు.



గోదావరి నదిపైన గంగాపూర్ వద్ద, ప్రవరనదీ సంగమంవద్దా, ధవళేశ్వరం వద్దా మాత్రమే నీటివసతులు నిర్మించారు. అంత పెద్దనదిని ఇంతకంటే ఎక్కువగా వాడుకోవచ్చు. ఉపనదులపై కట్టిన నీటివసతులలో ఆంధ్రలో నిజాం సాగరం (మంజీరా), మూసీపు మాత్రమే బాగా ఉపయోగానికి వచ్చాయి. మచ్‌కుండ్ ఉపనదిపైన విద్యుదుత్పత్తి కేంద్రాన్ని నిర్మించారు. కడం ఉపనదిపైన సాగరనిర్మాణం పూర్తిఅవుతున్నది. అయితే ఇచ్చంపల్లి పోలవరం ప్రధాన ఇటూ అటూ దిగ్గంతులలాగా తర్వాత లండడంవల్ల ఆ మధ్యలో ఏ నిర్మాణాలూ సుసాధ్యాలుకావు. ఆ ప్రాంతాల్లో ఉపనదుల కిరువైపున ఒక జలాగారాన్ని నిర్మించవచ్చు. పోలవరం దగ్గర రామపాదసాగరం, ఇచ్చంపల్లివద్ద మరోసాగరం అత్యంత ఉపయుక్తం. కవలమాడెం, కిసాపురం, పోచంపాడువద్ద కూడా గోదావరిపై జలాగారాలను నిర్మించాలని, అటూ ఇటూ కాలువలను ప్రవహింపజేసి పంటలు పండించాలని, విద్యుచ్ఛక్తిని పుష్కలంగా పొందాలనీ ఎంతో కాలంనుంచీ పరిశోధనలు చెప్తున్నారు. ఇన్ని కట్టేకంటే, పోచంపాడు వద్ద జలాగారాన్ని నిర్మిస్తే చాలునని కొందరిమతం. పోచంపాడు జలాగార నిర్మాణ స్థలం నిజాంబాదుకు 88 మైళ్లు, హైదరాబాదుకు 180 మైళ్లు ఉంటుంది. దీని క్రింద 16 లక్షల ఎకరాలు నిజాంబాదు, కరీంనగరం, వరంగల్లు, నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో సాగవుతుందని అంచనా. (అడ్డగీతలు ఉన్న ప్రాంతం). జలాగార నిర్మాణానికి రూ 10 కోట్లు, కాలవల త్రవ్వకానికి రూ 40 కోట్లు కావచ్చు. కాలవల మట్టం పనుంగా ఉండదు—ప్రవాహానికి మూసుకులు పతకాలూ ఉంటాయి. అక్కడ అరవై డెబ్బై వేల కిలోవాట్ల విద్యుదుత్పత్తి సాధ్యం. పోచంపాడు నీటివనరు అవసరతపై డా॥ కె. యల్. రావు చేసిన ప్రసంగం 8 వ పుటలో ఉంది.

టి. యస్. పార్థసారథి వయసు 16 సం॥ లు 4½ ఆడు॥ ఎత్తు పైపైం బరు 16, 1956 న నెలూరుజిల్లా అన్నారెడ్డి పాలెం (బుచ్చిరెడ్డి పాలెం (ప్రక్కన) నుండి తిప్పిలోయిబాడు, తెలుపు ఎదుపగలదు, అరవము మాత్రమే మాట్లాడగలదు. పిల్లవానిని తీసికొని వచ్చి మా కప్పగించినవారిని కృతజ్ఞతాపూర్వకముగా సత్కరించెదము.

టి ఆర్. వాసలింగాచారి,
140, లింగిచెట్టివీధి, మద్రాసు-1

కావలెను

ఎం. ఎ., బి. ఎ. (ఆనర్స్) I లేక II క్లాసు హిందీ అర్హత గలిగిన హిందీలెక్చరరు మరియు ఉభయ భాషా ప్రవీణలో I లేక II క్లాసు లేక భాషా ప్రవీణ - పి. ఒ. ఎల్. అర్హత కలిగి యున్న ఒక తెలుగుపండితుడు కావలెను తక్కం యూనివర్శిటీ స్కేలు ప్రకారమున్నూ కరువుభత్యము గవర్నమెంటు రేటు ప్రకారం యిచ్చబడును ప్రిన్సిపాల్ వారికి 6-12 56 వ తేదీలోగా వరభాస్తు చేయవలెను. దరఖాస్తుయొక్క కాపీ ఆంధ్ర యూనివర్శిటీ రిజిస్ట్రార్ కాల్టేర్, వారికి పంపవలెను.

కరస్పాండెంటు,
నరసపూర్ కాలేజి, నరసపూర్.

కావలెను

(1) టి. టి. డి. ప్రింటింగ్ ప్రెస్సుకు ప్రూఫ్ కరెక్టర్; అర్హతలు. శిరోమణి లేక విద్వాన్ లేక ఎస్. ఎస్. ఎల్. సి. స్థాయిలో ఇంగ్లీషు, సంస్కృతము ప్రాయోగికలో పూర్వ పరిజ్ఞానము కలిగియుండవలెను. జీతం నెలకు నిర్ణయింపబడినది రూ. 45.

(2) టి. టి. డి. ప్రింటింగ్ ప్రెస్సుకు మెషిన్ మెన్. అర్హతలు. రికగ్నైజ్ డి కాలేజిక ప్రెస్సులో 5 ఏండ్లు వ్యవస్థితమైన అనుభవము కలిగియుండవలెను జీతం: రూ. 30-2-50 (ఇబి)-1½-65

గవర్నమెంటు రేటు ప్రకారము యింటి అలవెన్సు, కరువుభత్యము యిచ్చబడును. వయస్సు వివరములు, జాతి, కులము అర్హతల యివివరలో అనుభవము సూచించు కాపీలతోను పాసుపోర్టు సైజు ఫోటోతోను కూడుకున్న దరఖాస్తులు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, టి టి దేవస్థానం తిరుపతి వారికి 5-12 56వ తేదీలోపుగా చేరవలెను మెషిన్ మెన్ పోస్టుకు అర్హత మెట్రిక్ సిలిండర్ పవర్ ప్రింటింగ్ మెషిన్ పనిచేసినవారు మాత్రమే దరఖాస్తు పెట్టవలెను.

హెచ్. ఆర్. మెషిన్ లేకపోయినాయి, తూర్పు ఏషియాటిక్ కంపెనీ స్కూలు చరిత్రిక్టు కలిగియున్నవారు మరియు ఎల్. పి. టి. అర్హతలు కలిగియున్నవారికి ప్రాధాన్యత యివ్వబడును.

పిలవబడినవారు అర్థిస్తులు తమ స్వంత ఖర్చు మీద ఇంటర్వ్యూకి రావలసియుండును. అర్థులు అందిన 15 రోజులలోగా ఉద్యోగములలో చేరుటకు సంసిద్ధులైయుండవలెను.

పి. అన్నారావు, బి ఏ
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.
టి.టి.దేవస్థానములు, తిరుపతి. 24 11.56

1957-58 వ సంవత్సరమునకు మద్రాసు ప్రభుత్వమువారికి స్టేషనరీ వస్తువులు సప్లయికి టెండర్లు.

1957-58 వ సంవత్సరమునకు మద్రాసు ప్రభుత్వమువారికి అవసరమైన ఈ దిగువ వివరించబడిన స్టేషనరీ సామానులు సప్లయి చేయు నిమిత్తమై సీల్డు కవర్లలో టెండర్లు కోరబడుచున్నవి.

ఈ దిగువ వివరించిన రోజులలో టెండర్లు కంట్రోలర్ ఆఫ్ స్టేషనరీ అండ్ ప్రింటింగ్, మింట్ బిల్డింగ్స్, మద్రాసులోనున్నవారి ఆఫీసులో తీసుకొనబడును.

గ్రూప్.	వస్తువుల వివరము.
ఎ.	బ్రాయింగు పరికరములు.
బి	డూప్లికేటర్లకు, టైపురైటర్లకు విడిభాగములు
సి.	కోయుపామగ్రి (కత్తులు, పిన్నులు, కత్తెలు, క్రాపణము వగైరాలు.
డి	బ్రాయుటకు పామగ్రి.
ఇ	తదితర వస్తువు.
ఎఫ్	నీరాలు

టెండర్లు అందుకొను ఆఖరు తేదీ:- 1956 డిశంబరు 28వ తారీఖు 8 గంటలకు.

తదితర వివరములు కాంట్రోలర్ ఆఫ్ స్టేషనరీ & ప్రింటింగ్ మద్రాసు-1 వారివద్దనుండి పొందవచ్చును.

హెచ్. జె. స్టూర్ట్,
కంట్రోలర్.

బాహుదావది గట్ల కోత నివారణ

జిల్లా కలెక్టరు హామీ

కడప, నవంబరు 21: బాహుదావది గట్లు కోసుకుంటూ గ్రామాలను ముంచి వేసి పంటలు నాశనం చేయకుండా గట్టి దర్యలను ప్రభుత్వం త్వరలో తీసుకొనగలదని జిల్లా కలెక్టరు శ్రీయుత్ అహమ్మద్ నిన్న జరిగిన జిల్లా ప్రణాళికా అభివృద్ధి సంఘ సమావేశంలో హామీ నిచ్చారు. శ్రీ సయ్యద్ అహమ్మద్ అధ్యక్షత వహించారు.

పదికి పరదులవచ్చి సుమారు 4 వేల ఎకరాలు మునిగిపోయే ప్రమాదం పుందని శాసనసభ్యుడు శ్రీ రత్నసభాపతి హెచ్చరించిన మీదట కలెక్టరు యీహామీ యిచ్చారు.

జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ సత్యనారాయణ పట్నాయక్ ప్రసంగిస్తూ అభివృద్ధి ప్రాంతాలలో గాక ఇతర చోట్ల కొన్ని ఉదాహరణ విద్యాలయాలు యూనివేయడం మూలాన 147 నుంచి 48 వరకు జాతిసంఖ్య తగ్గిపోయిందని తెలిపారు. ప్రాథమిక పాఠశాలలకు భవనాల సౌకర్యాలు గురించి చెప్పారు. ద్వితీయ ప్రణాళికా కాలానికి జిల్లాలో విద్యారంగంలో జరుగవలసివున్న అభివృద్ధికి సహకరించాలని సభ్యులకు, విద్యాశాఖ అధికారులకు సిబ్బందికి విజ్ఞప్తిచేశారు. ఇప్పటివరకు పాఠశాలలకు 68 స్థలాలు తోటలకు 87 స్థలాలు ఆటలకు 97 స్థలాలు వస్తువ పాయానికి 6 స్థలాలు సేకరించినట్లు తెలిపారు.

సమావేశాభివృద్ధి ప్రాంతాలలో పురోభివృద్ధి చర్చించారు.

జీవితభీమానంస్థ ఉద్యోగినంఘ కార్యవర్గం

భీమవరం, నవంబరు 25. జీవితభీమా సంస్థ బందరుశాఖ కార్యాలయాల ఉద్యోగులు శ్రీ పి. వీరాస్వామి అధ్యక్షతను సమావేశమై తమ సంఘానికి దిగువ సభ్యులతో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

శ్రీయుతులు కె. కృష్ణమూర్తి (అధ్యక్షుడు), ఎన్. ఎస్ మూర్తి (ఉపాధ్యక్షుడు), ఎ. రామారావు (కార్యదర్శి) పి. హనుమంతరావు (సంయుక్త కార్యదర్శి), పి. రామలింగేశ్వరరావు, ఎస్ రెడ్డి, వి. రామలింగం, ఎస్. శేషగిరిరావు (సభ్యులు).

దేశంమీద తిరిగి వ్యాపారంలేక ప్రధాన ఉద్యోగుల (చీఫ్ ఏజంట్సు) లోంచి ఇన్స్పెక్టరను నియమించవలసిందని సంస్థ ప్రాంతీయ కార్యాలయమే నేజరును కోరుకూ సమావేశం తీర్మానించింది.

ఒంగోలు చీరాలలో పత్తిజూదం తగ్గుదల

ఒంగోలు, నవం 22. చీరాలలోను ఇక్కడ న్యూయార్క్ ప్రతి జూదం వేరాలు బాగా తగ్గిపోయాయి డి. వై. యస్. పి. శ్రీ యస్. అబ్దుల్ నబి, తమ బృందంతో జరిపిన కృషి ఫలితంగా యిది సాధ్యమైనది. చీరాలలో 200 వేరాలుపట్టి అన్నిటిని పరిష్కరించారు.

గుమ్ములూరు పంచాయితీ

ఆకివీడు, నవంబరు 24. గుమ్ములూరు గ్రామపంచాయితీకి యీ క్రిందివారిని సభ్యులుగా ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు- మల్లారెడ్డి వెంకటకృష్ణారావుగారు, ఉపాధ్యక్షుడు - అప్పాన సుబ్బయ్యగారు, సభ్యులు - వానపల్లి మూర్తయ్య, కందుల మూర్తయ్య, మేడవరపు మూర్తయ్య, మేడవరపు రంగయ్య బుప్పనబోయిన వెంకటసుబ్బారావు, శ్రీమతి కొల్లా మహాలక్ష్మమ్మగారలు.

అగ్రహారం గోపవరం

గ్రామ పంచాయితీకి అధ్యక్షుడుగా శ్రీ అక్కిమూరి శింగరాచార్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

తిరుపతిలో చౌక బియ్యం విక్రయ శాల

తిరుపతి, నవంబరు 24: చిత్తూరు విక్రయ సంఘం యాజమాన్యాన పట్టణంలో నెలకొల్పిన చౌక బియ్యం విక్రయశాలకు పురపాలక సంఘ అధ్యక్షుడు శ్రీ పి. ఎస్. వీరాస్వామి నాయుడు నిన్న ప్రారంభోత్సవం జరిపారు.

సమావేశానికి న్యాయవాది శ్రీ పి. ఎస్. రామయ్య అధ్యక్షత వహించారు.

ప్రస్తుతం ఈ విక్రయశాలకు 250 బస్తాల బియ్యం పంపారు. పరిమైన రకాల సౌకర్యాలు లేకపోవటంవల్ల ఎప్పటికప్పుడు సరుకు పంపేందుకు ఇబ్బంది కలుగుతోందట.

విక్రయశాలలో బియ్యం కడి రు. 0-10-9 కాడికి అమ్ముతున్నారు.

పశ్చిమ గోదావరిజిల్లా మందుల దుకాణదారుల సంఘం

భీమవరం, నవంబరు 25: జిల్లా నుంగుల గుకాణదారుల సంఘపభ్యులు సమావేశం శ్రీ టి. విశ్వేశ్వరరావు అధ్యక్షతను జరిగింది.

సూతన సంవత్సరానికి దిగువ సభ్యులతో కార్యవర్గం ఎన్నికైంది: శ్రీ యుతులు ఎం. బాగేశ్వరరావు (అధ్యక్షుడు), ఎల్. పాంబశివరావు (ఉపాధ్యక్షుడు), జి కె. అగస్టిన్ (కార్యదర్శి), టి. వి. ఆర్. సుప్రభాధికారి).

సాహిత్యం లలితకళలు పెంచుకొంటేనే పూర్ణ వికాసం

కళా వెంకటరావు ప్రసంగం : అభివృద్ధి కార్యాలలో విద్యార్థులు పాల్గొనాలని సలహా

హైదరాబాదు, నవంబరు 26: "తెనుగు భాషమీద కారంలో సర్వజ్ఞుల మని అనుకు వేమాలో కొందరం పాటి వారి భూతభాషాభిమానం, పాండిత్యం మూర్తీభవించి నిర్గుణ పదిలంగా కనుపిస్తుంది. మాతృభాష, స్వరాష్ట్రం, స్వదేశం, ఎడల భక్తిప్రపత్తులు వృద్ధి చేసుకుని విశ్రాంతి సమయాలలో విద్యార్థులు కళా భ్యుదయ కార్యక్రమాలలో పాలొంటూ, దేశసంపద అభివృద్ధికి పాటుపడాలి" అని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక శాఖామంత్రి శ్రీ కళా వెంకట్రావు నిన్న సాయంత్రం మహబూబ్ నగరంలో జిల్లా విద్యార్థి సంఘ తృతీయవార్షికోత్సవాలలో జరిగినసభకు అధ్యక్షతవహిస్తూ చెప్పారు.

విద్యార్థుల తరఫున మంత్రికి శ్రీ గంగుగోవిందరెడ్డి స్వాగతం చెప్పారు. జిల్లా నలుమూలల నుంచి విద్యార్థులు హాజరయ్యారు.

శ్రీ తురగా కృష్ణమోహనరావు సాహిత్యంలో హాస్యాన్ని గూర్చి, కుమారి జానకీరాణి, విద్యార్థులు విద్యార్థినులు కలిసి మెలిసి సంఘ సేవాకార్యక్రమాలలో పాల్గొనవలసిన అవసరాన్ని గూర్చి శ్రీ కృష్ణారెడ్డి ఆంధ్ర సాహిత్యంలో మాధుర్యాన్ని గూర్చి ప్రసంగించారు.

శ్రీ వెంకట్రావు తమ ఉపన్యాసంలో ఇంకా ఇలా చెప్పారు: "మన సమాజంలో ఏదైనా అభివృద్ధి కచ్చింపడం లేదు అది మనసాహిత్యంలోనూ, కళలలోనూ, ప్రజల జీవన విధానంలోనూ ప్రస్ఫుటంకావాలి దేశసంపదను ఒక వంక వృద్ధి చేసుకోవటంతోపాటు మన సాహిత్యాన్ని, కళలనూ, అభివృద్ధి చేసుకోవటానికి కృషిచేస్తే తప్ప మనకు పరిపూర్ణ వికాసం కలగదు స్వరాజ్యసమరం అరంభించినంచీ కవులు దేశభక్తి పూరితమయిన రచనలు రాగించారు. ఆంధ్రరాజధాని హైదరాబాదులో ఏర్పడిన తరువాతి ఇక్కడి ప్రజల విద్యార్థులు, మా పై ప్రదర్శిస్తున్న గౌరవ ఆదరాలు, ప్రేమాభిమానాలు అపూర్వం"

"మనకు గొప్పచరిత్ర, పుస్తకాలమైన ప్రకృతి సంపద, దక్కనిమేధాశక్తి ఉన్నాయి. వాటిని సమన్వయించి దేశంకోసం వినియోగించుకోవాలి. నాగార్జునకొండ, అమరావతి ప్రాంతాలలో అపూర్వమైన శిల్పాలనూ, మహాసంధి పరిశ్రమలోని స్వటిక పర్వతశిఖరమైన జలాలనూ, లాయిలోని శ్రీ జగన్మోహిని కేశవస్వామి విగ్రహాల అద్భుత శిల్పకళాసంపదనూ చూడాలి ఆనందించాలి పూర్వం హనుమంతుడు లంకను పెరుగుతున్న స్వామి చంద్రుని కాంతికిరణాలపోలి చంద్రకాంతి శిలలు నీటి విద్రవిస్తున్నాయని రామాయణకర్త చెప్పాడు. ఆనాటి సంగతి ఎలాఉన్నా రాయిలో ఈనాటికీ అది చూడవచ్చు. ఆ విగ్రహాన్ని బంగారం మీద పెట్టి పట్టారాతి పెట్టి చెక్కాడు. అవిగ్రహం కాలిచేలిదగ్గరకు ఆనుచందంపం తీసుకువెడితే చెమ్మ కనిపిస్తుంది. దీన్ని ఏదైనా శాస్త్రవిషయంగా చెబుతారో అని ఒక ఆధునిక శాస్త్రజ్ఞుణ్ణి అడిగితే, అరాతిపెదీ పం ప్రభావం అయ్యిఉంటుందీ అయినా చూస్తేనేగానీ సరిగ్గా చెప్పలేనుఅన్నాడు. అందువల్ల ఇటి శిల్ప విశేషాలనూ, మాతృదేశ ప్రకృతి శోభినూ, పెద్దవారి కవుల కవిత్వ ప్రపత్తినీ దూరి గ్రహించి, ఆస్వాదించి చివరకే మనదేశంయొక్క, భాషయొక్క గొప్పదనాన్ని గ్రహించగలరు."

"నిత్యం పెరిగేజనాభాను దృష్టిలో ఉంచుకుని మనపొగుపడ్డతులు, ఉపవృత్తులు అభివృద్ధి చేసుకోవాలి ఈ జిల్లాలో ఒక కంబళ్ళ నేత వృత్తిగాక ఇతరవృత్తుల పెంపుదల విషయంకూడా ఆలోచించాలి." విద్యార్థులు వేసవి దినాలు గా మంచిసేవకువినియోగించాలి

విద్యార్థి సంఘకార్యదర్శి శ్రీ నారాయణగౌడ్ మహబూబ్ నగరంలో కళాశాల కావాలనీ, ప్రభుత్వ పరిశోధనాలయం ఎక్కువచోట్ల పెట్టాలనీ తీర్మానించుటట్లు చెప్పారు.

బాల బాలికల వృత్తిగాన వినోద కార్యక్రమాలు ప్రదర్శించారు.

చిత్తూరు ప్రాంతంలో 24 గురి అరెస్టు

కాళహస్తి, నవంబరు 25: చిత్తూరు తాలూకా పర్యింహాపలి ఇరువరం గ్రామాలపై శ్రీ కె. జేడ్ (పోలీసు ఇన్స్పెక్టరు సి. ఐ. డి. బ్రాంచి, హైదరాబాదు) తాలూకా పబ్ ఇన్స్పెక్టరు శ్రీ జె. బాలకృష్ణ సహాయముతో దాడి జరిపి 24 మంది నిరాగ్రహులు చేశారు వారివద్ద నాటుసారా, పూటదక్కన్ముక్కలు బట్టీ పరికరాలు జప్తు చేసినారు.

కాకినాడ, నవం 22: ఇటీవల జరిగిన జిల్లా కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టర సమావేశంలో శ్రీతిప్పావాయి ఒకసతిరామను (తుని) రాష్ట్రసహకార బ్యాంకుకు డెలిగేటుగా ఎన్నుకొన్నారు. (స్వ. వి.)

నెల్లూరు తపాలా బంట్రోతు అరెస్టు

మనియార్డర సొమ్ము కాజేశాడనే ఆరోపణపై

నెలూరు, నవంబరు 25: మనియార్డర్ శాఖకు డబ్బు అపహరించాడనే ఆరోపణపై ఒక తపాలా బంట్రోతును అరెస్టుచేశారు. ఉద్యోగం నుంచి తొలగించారు

నెలూరు ప్రింటర్సు అసోసియేషన్ శాఖకు మనియార్డర్ సొమ్ము వసూళ్లలో బట్వాడా చేయకుండా సొంతానికి వాడుకున్నట్లు ఉపయోగించుకున్నాడని తపాలాశాఖ ఇన్స్పెక్టరు శ్రీ పి. మూలకొండయ్యకు విచారణలో తెలిసిందట.

లోక్ సభ-రాజమండ్రి నియోజకవర్గం

రాజమండ్రి, నవంబరు 24: లోక్ సభకు రాజమండ్రి నియోజకవర్గం (రాజమండ్రి, పెద్దాపురం, తుని కాకినాడ) లో కాంగ్రెసు అభ్యర్థిగా ఆంధ్ర రాష్ట్ర పంచాయితీల యూనియన్ ప్రధాన కార్యదర్శి, శ్రీ వడ్డి ముత్యాలరావును నిలుపవలసినదిగా కోరుతూ, నూనెల 20 తేదీ శ్రీ పంతం ప్రసాదరావు అధ్యక్షతనను జరిగిన పెద్దాపురం తాలూకా కాంగ్రెసు సంఘమూ 22 తేదీ తొండంగిలో శ్రీ చాడా పెద్ద వెంకటరావు అధ్యక్షతనుతుని తాలూకా కాంగ్రెసు సంఘమూ, తీర్మానాలు చేస్తూ ఏకగ్రీవంగా తీర్మానించాయి. స్వ. వి.

పొన్నూరులో గ్రంథాలయ ప్రారంభం

పొన్నూరు, నవంబరు 24: శ్రీమహాభక్త పోతనాత్మక గ్రంథాలయానికి మొన్న శ్రీ పలకలూరు వారాయణ ప్రారంభించేశారు.

శ్రీ జాలిపర్తి శేషయ్యశాస్త్రులుగారు తమ కుటుంబానికి చేసిన లేఖ విపరీతంగా లభ్యమవుతున్నందున వృత్తి పడిలోనున్నవి గాబట్టి పదవృత్తిని చేస్తుకోవాలని కోరారు.

తుళారాం, రాయదాసు, జ్ఞానదేవుడు మొదలగు మహాభక్తుల కోసకు చెందిన సేవాశాఖతును జీవితచరిత్రతను శ్రీ వారాయణ వివరించారు.

ఈదినుకవారిని గ్రంథాలయ కార్యవర్గంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు శ్రీ తాటికొండ శ్రీ రాములు, ఉపాధ్యక్షుడు శ్రీ ఇండిబండి కాసియ్య, కార్యదర్శి శ్రీ చింతలపూడి యల్లమంద, సహాయ కార్యదర్శి శ్రీ ఇంటూరు ఓంకారం, కోశాధికారి శ్రీ కుప్పెనేడు నాగభూషణం.

గ్రంథాలయానికి ఒక రేడియో మంజూరు చేయవలసిందిగా పంచాయితీని కోరుతూ తీర్మానించారు.

వెంకటగిరి గ్రామీణ బ్యాంకు డైరెక్టర్లు

వెంకటగిరి, నవం 25: ఈ గ్రామంలోని గ్రామీణ బ్యాంకుకు యీ దిగువ వారు పాలకవర్గంగా ఎన్నికైనారు

అధ్యక్షుడు, శ్రీ పి. వెంకటస్వామి రెడ్డి ఉపాధ్యక్షుడు శ్రీ యం. వంకేరు కూరు శెట్టి, డైరెక్టర్లు శ్రీ యుతులు కె. రామకృష్ణ నాయుడు, అరిగెల సుబ్బాయలు, కె. వరదయ్య, కె. స్వామిరెడ్డి, పసుకుర్తి బొజ్జయ్య గారలు.

సావర్లకోట స్టేషన్‌లో పట్టుబడిన జేబుదొంగ

కాకినాడ, నవంబరు 25: నిన్న పాసుర్లకోట పోర్టు ఫారంపై ఒక ప్రయాణీకుని జేబు కత్తిరిస్తున్న పద్నాలుగేండ్ల బాలుని మరొకరు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. అతని వద్ద బంగారు మొలత్రాడు, రు. 25 రొక్కం, దొరికాయి. ఆ వగ అంతకు ముందు ఒక ప్రయాణీకుడు పోగొట్టుకున్నట్లు తెలిసింది.

సభలు-సమావేశాలు

ఈ నెల 27 వ తేదీని విజయవాడలో ఆంధ్ర ఆయుర్వేద వైద్య మండలి కార్యవర్గ సమావేశము విజయవాడలోని మండలి కార్యాలయమునందు జరుగునని కార్యదర్శి శ్రీ కవిరాజ్ మోహన్ ప్రకటించుచున్నారు

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు కార్యవర్గం అత్యవసర సమావేశం ఈ నెల 29 వ తేదీ మధ్యాహ్నం గం 2 లకు ఏలూరులో శ్రీ కొమ్మారెడ్డి పట్టాభి రామయ్యగారి కాంగ్రెసు భవనంలో శ్రీ అల్లూరి బాపిసీదు అధ్యక్షతను జరుగుతుంది వచ్చే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా తీసుకోవలసిన చర్యల విషయంలో చర్చిస్తారు. కాంగ్రెసు ఎన్నికల సంఘ ప్రతినిధి శ్రీ రామబ్రహ్మం కూడా హాజరవుతారు.

శ్రీకాకుళంజిల్లా రాజకీయ బాధితుల సంఘ సభ్యుల ప్రత్యేక సమావేశం ఈ నెల 30 వ తేదీ పాయంత్రం గం 4 లకు శ్రీకాకుళం కాంగ్రెసు కార్యాలయంలో జరుగుతుందని సంఘ కార్యదర్శి శ్రీ బి. ఎం. రెడ్డి తెలుపుతున్నారు

నెల్లూరుజిల్లాలో 500 ఎకరాల అరటితోటలకు చెరుపు

నష్టం కొన్ని లక్షలుంటుందని అంచనా

నెల్లూరు, నవంబరు 25: నెల్లూరుజిల్లాలో ఇటీవలి కుంభవృష్టికి 500 ఎకరాల అరటి తోటలు చెడిపోయినాయి. కొన్ని లక్షల రూపాయలవరకు నష్టం సంభవించిందని గట్టిగా తెలుస్తున్నది.

వర్షంనీరు ఎక్కువైనందుకు కనిగిరి రిజర్వాయరు తెలుపులను ఎత్తారు. ఆ నీరంతా వచ్చి మూడు వేల ఎకరాల అరటి చేలను పాడుచేసిందని శ్రీ బలరామిరెడ్డి అనే రైతు విలేకరులకు చెప్పారు. బుచ్చిరెడ్డి పాలెంజాతా నీటిమయం. కనుక ఈ ప్రమాదం తప్పించేందుకు కనిగిరి రిజర్వాయరులో నీరక్కువైతే చెన్నలోకి తరలించే ఏర్పాటు అవసరం. కనిగిరి రిజర్వాయరుకు ఎడమవ 15 కాలువలు బల్లచెరువు. వాటికి గండ్లు పడితే ఆ నీరంతా కనిగిరి రిజర్వాయరులోకి వచ్చి పడుతుంది. దానివల్ల 800 గ్రామాలకు నష్టం. ఇటువంటి ప్రమాదం చాలా సార్లు జరిగింది. కనుక కనిగిరి రిజర్వాయరులో ఎక్కువయ్యే నీటిని చెన్నలోకి పంపించే ఏర్పాటు అత్యంతవసరం.

హైదరాబాదులో బియ్యం ధరలు

అకస్మాత్తుగా మంత్రి తనిఖీ

హైదరాబాదు, నవంబరు 26. బియ్యంధరల వ్యవహారం తెలుసుకుపేందుకు నగరంలోని టోకు విక్రయశాలల్లో కొన్నింటిని కొన్ని దళారులను వ్యవహారాలు మంత్రి శ్రీ పి తిమ్మారెడ్డి అకస్మాత్తుగా తనిఖీ చేశారు. మొదట మహారాజ్ గంజిలో టోకు దుకాణాలలో కొన్నింటిని మంత్రి దూశారు. మార్కెటింగ్ శాఖ సరఫరాచేసిన ధరలనూ టోకు విక్రయశాలలో అమ్ముతున్న ధరలను పోల్చగా బజారుధర కొంచెం ఎక్కువగానే ఉన్నది.

తరువాత ఒక దళారుదుకాణాన్ని పరిశీలించారు. ఆహారధాన్యాలుగాని, ధరల పట్టిక గాని అక్కడలేవు.

నిజాంబాదులోని మార్కెటింగ్ కార్యాలయాన్ని తనిఖీచేశారు. బజారులో ధాన్యం, బియ్యం వచ్చేధరనూ బజారులో బియ్యం అమ్మేధరలనూ పక్కనుంగా తెలుసుకుంటూ ఉండవలసిందిగా అక్కడి ఉద్యోగికి మంత్రి చెప్పారు. మార్కెటింగ్ బుకులు నిష్కర్షగా సమాలు చేయవలసిందిగా కూడా మంత్రి సలహా చెప్పారు.

వ్యవహారాలశాఖ, సరఫరాశాఖ, సరుకు విక్రయశాఖ ఉద్యోగులను సమావేశపరచి ఆహారధాన్యాల ధరలు పక్కనుంగా ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండే ఏర్పాటు చెయ్యాలని మంత్రి నిశ్చయించారు.

నెల్లూరులోనే పడి బియ్యం రు 1-0-6

పేదవారి కటకట

నెల్లూరు, నవంబరు 25: పట్టు బాగా పండే నెల్లూరు ప్రాంతంలోనే రేపు బియ్యం రు 0-11-0, పడి రు 1.0.6 అమ్ముతున్నారు పేదవారు చాలా బాధపడుతున్నారు.

ఆకాశవాణి

గురువారం, నవంబరు 29

విజయవాడ

ఉ॥ 6-50 స్వాగతం 6 55 ప్రసార విశేషాలు 7 తెలుగు వా. 7-15 భజన (రి) 7:30 నీరా రామమూర్తి 8 అం. వార్తలు.

మ॥ 12 30 మా॥ పాఠశాల 1 మహిళాముండలి 1-30 (రి) 1-40 హిందీ వా. 1-50 తెలుగు వా. 2 క్లారినెట్ 2.50 ప్రా॥ పాఠశాల.

సా॥ 5.30 త్రిపురారిపిట్ల శ్రీ రామమూర్తి వయోలిన్ 5-45 సంగీతశిక్షణ 6 స్థానిక ప్రకటనలు 6 5 ప్రాంతీయ వా. 6-15 గ్రామ॥ కార్య క్రమం మూత్కుం లో మోతుం-కాదం బరి (ప్రసంగం) 7 తెలుగు వా. 7.15 గీతావళి ఎం. పద్మ 7.30 కాళిదాసు కావ్య జగత్తు రాజశ్రీ (ప్రసంగం) 7.45 త్రిపురారిపిట్ల శ్రీ రామమూర్తి వయోలిన్ 8 ఆంధ్ర జానపదగీతాలు (మద్రాసు నుండి రిలే) 8-15 రుద్ర రాజు సుబ్బరాజు 8.30 యువవాణి (ప్రసంగం) ఢిల్లీవలె 8-30 భాద్రపదమాసపై గోష్ఠి (ఢిల్లీ) 9 అం. వా. 9.15 గీతావళి ఎం. పద్మ 10 ప్రసారసమాప్తి.

మద్రాస్ (ఎ)

ఉ॥ 6 50 స్వాగతం 6-55 కార్యక్రమం 7 వాద్యసమ్మేళనం 7-15 తమిళ వా. 7.30 నీరా రామమూర్తి.

మ॥ 12 30 మా॥ తాళాల (రి) 1 మహిళాముండలి: పిల్లలకోసం (బాయదం (ప్రసంగం) వి ప్రభావతి యువతి పనుస్వరాలు (దర్బు) 1-30 (రి) 1.40 హిందీలో వా. 1-50 (రి) 2 తమిళమున వా. 2-10 పాఠశాల (రి) 2-40 వీణవు 2-50 పాఠశాల (రి).

సా॥ 5 పాశ్చాత్య సంగీతం (రి) 5-30 ఎస్. కె. జోస్యామి వాద్వరం 6-5 ప్రాంతీయ వా. 6-15 నీలా రామమూర్తి 6.45 జి. ఎస్. పంచపదన్ 7-15 తమిళమున వా. 7.30 నీతిశతక (రి) 7-30 క్లారినెట్ 7-45 (గమభేదం కైరవిరాగం ఎస్. బాధాకృష్ణయ్యనాయుడు-వేణువు 8 ఆంధ్ర జానపదగీతాలు 8-15 రాగం, తానం, పలవి ఎస్. బాలసుందర్-వీణ మద్రాస్ కణన్-మృదంగం (శంకరాభరణరాగం) 9 పాశ్చాత్య సంగీతం (రి) 9-30 హిందుస్థాని సంగీతం (రి) 9-45 శ్రీతులసీరామ పాటలు (రి) 10-30 ప్రసారసమాప్తి.

మద్రాస్ (బి)

ఉ॥ 7 తెలుగు వా 7-15 (రి) 7-30 (ఎ) వలె 8 అంగ్ల వా

మ॥ 12 కార్మికుల కార్య క్రమం 12-30 మా॥ పాఠశాల 1 (రి) 1-30 ఆంగ్ల వా 1-40 (రి) 1-50 తెలుగు వా 2 సుగమ సంగీత్ 2-10 ఉ॥ పాఠశాల 2-40 క్లారినెట్ 2-50 ప్రా॥ పాఠశాల

సా॥ 5 (ఎ) వలె 5-50 స్థానిక ప్రకటనలు 6 ఆంగ్ల వా 6-5 ప్రాంతీయ వా 6-15 (గామ॥ కార్యక్రమం 7 తెలుగు వా 7-15 గీతావళి ఎం. పద్మ 7-30 కాళిదాసు కావ్యజగత్తు-రాజశ్రీ (ప్రసంగం) 7-45 (ఎ) వలె 8-30 ఢిల్లీ వలె 9 ఆంగ్ల వా 9-15 చేంబర్ మ్యూజిక్ (ఆంగ్ల ప్రసంగం) 9-30 (ఎ) వలె 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్

ఉ॥ 6.50 సుప్రభాత్ 7 తెలుగు వా. 7-15 నారి జాగభూషణం-వయోలిన్ 7-45 కన్నడవా. 8 ఆంగ్ల వా. 8-15 హిందీవా. 8-30 జబిడ్ లతీఫ్-సితార్ 8 45 ఘజల్.

మ॥ 12-30 ఖయాల్ (రి) 12.50 సురాటీవా. 1 స్త్రీసంగీతం 1-45 (రి) తెలుగువా.

30-45 పాఠశాలలకు.

సా॥ 5-30 రూపక సంగీతం 5.40 స్థానికప్రకటనలు 5-45 హిందుస్థాని సంగీతపాఠం 6 ఖయాల్ 6-15 జబిడ్ లతీఫ్ సితార్ 6-30 (గామసీమ ఎం (బాయిదీరి (ప్రసంగం) శ్రీ కోట్ల మణి రామాయణ పఠనం: గీతావళి (రి) 7 తెలుగువా. 7-15 (గామసీమ 7-30 కాళిదాసు కావ్యజగత్తు-రాజశ్రీ (ప్రసంగం) శ్రీ లక్ష్మణాచార్య 7-45 (శోతల ఉత్తరాలకు జవాబులు 7-50 నారి జాగభూషణం 8-30 ఢిల్లీవలె 9 ఆంగ్ల వా. 9-50 ఉర్దూవా. 10-30 ప్రసార సమాప్తి.

ఎర్రగొండపాలెం వేములకోటల్లో అంబర్ కేంద్రాలు

మార్కాపురం, నవంబరు 28: అఖిల భారత ఖాదీయ, గ్రామోద్యోగ మండలి యాజమాన్యాన ఎర్రగొండపాలెం, వేములకోట గ్రామాలలో అంబర్ చర్కాశిక్షణా కేంద్రాలను నెలకొల్పాలని నిర్ణయించారు. ఎర్రగొండ పాలెంలో ఏర్పాటుచేసే కేంద్రంలో శిక్షణ పొందుతానని 70 మంది పేరు ఇచ్చారు. వేములకోటలోకూడా 60 మంది శిక్షణలో చేరుతామన్నారట. ఈ రెండు కేంద్రాలలో ఒక్కొక్కదానికి 50 చర్కాలను సప్లయిచేస్తారు. కేంద్రాలను త్వరలో ప్రారంభించే ఏర్పాట్లు జరుగుతున్నాయి.

బాపట్లలో చౌకదుకాణాలపై పౌరసంక్షేమ సమితివిజ్ఞప్తి

బాపట్ల, నవంబరు 28: వంట నూనె దుకాణాలను ఏర్పాటు చేయించవలసిందిగా ఈ నెల 21 వ జరిగిన పౌర సంక్షేమ సమితి సర్వసభ్య సమావేశం విజ్ఞప్తి చేసింది. సమావేశానికి శ్రీ వి. వాసుదేవరావు అధ్యక్షత వహించారు

పురపాలక సంఘం అధీన ప్రాంతాలలోని ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకున్న పేదలకు ఆ స్థలాలను ఇళ్ళ స్థలాలుగా మంజూరు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. పౌరసరఫరాల పాఠశాలలో 7 వ ఫారం ఏర్పాటు చేయించమని కూడా కోరారు.

యంల

వస్త్రం ధర తగ్గక పోవడానికి కారణం

కేంద్ర ఆర్థికమంత్రి ప్రకటన

ఢిల్లీ, నవంబర్ 26 : ఆహార కాయధాన్యాలకు, వస్త్రాలకు ఇచ్చిన రిజర్వ్ బ్యాంకు అడ్వాన్సులు తగ్గించడంవల్ల ఆహారధాన్యాల ధర అంతంతమాత్రం అయినప్పటికీ వస్త్రాల ధరలు మాత్రం తగ్గలేదని శ్రీ బజ్వాల్ అడిగిన ప్రశ్నకు లోక్ సభలో ఆర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి సమాధానం చెప్పారు. వస్త్రాలకు సంబంధించి ఆగస్టు నెలాఖరువరకూ బ్యాంకులు 62 కోట్ల 2 లక్షల రూపాయలను, అక్టోబరు 26 వరకూ 71 కోట 19 లక్షల రూపాయలను అడ్వాన్సు ఇచ్చినట్లు కూడా ఆయన తెలిపారు.

వస్త్రాలకు గిరాకీ ఉన్నా, అధిక నిల్వలను మిల్లు యజమానులు దాచి అందువల్ల వీటి ధర తగ్గలేదట.

గత మే నెలలో ఆహారధాన్యాలకు ఇచ్చిన అడ్వాన్సు 24 కోట్ల 77 లక్షల నుండి అక్టోబరు 26 నాటికి 4 కోట్ల 48 లక్షలకు తగ్గించివేసినా కూడా ఆయన అన్నారు.

ధరలను అదుపులో పెట్టడానికి అనేక విషయాలను పరిశీలించాలి అడ్వాన్సులను తగ్గించడం అన్నది వీటిలో ఒకటి మాత్రమే

దక్షిణ భారతదేశంలో ఆహారధాన్యాల తగ్గుముఖం పట్టలేదని డాక్టర్ జాతూరావు ప్రశ్నకు శ్రీ కృష్ణమాచారి జవాబు చెప్పారు

వస్త్రాల విషయంలో అడ్వాన్సు హెచ్చించడంతో అర్థం రిజర్వ్ బ్యాంకు ఉద్దేశం తక్కువ బ్యాంకులు అనులలో పెట్టకపోవడం కొదనీ, వస్త్ర వ్యాపారాన్ని తగ్గించి వాటి ధరలు కొంతవరకూ తగ్గించారనీ, కాని మిల్లు లకు సంబంధించినంతవరకూ నిల్వలు అధికంగా ఉండడంవల్ల అడ్వాన్సు మొత్తం కూడా హెచ్చిందనీ ఆయన అన్నారు.

జాతీయవికాసపథకం

ప్రజోద్యమమని శ్రీ త్రివేది అభిభాషణ

హైదరాబాదు, నవంబరు 26: దేశవ్యాప్తంగా అమలు జరుగుతున్న జాతీయ వికాసపథకం ఒక ప్రజోద్యమం కంటిదని, ముఖ్యంగా స్వయంపాలనపై ఆధారపడిన గ్రామీణుల స్థితిగతుల అభివృద్ధికి సంబంధించిన ఒక జాతీయ కార్యక్రమమని గవర్నరు శ్రీ త్రివేది నిన్న మహబూబ్ నగరం జిల్లా కల్వకుర్తి పురపాలక సంఘ స్వాగత కార్యక్రమానికి సమాధానంగా చెప్పారు.

మొదటిసారిగా పర్యటించిన తరువాత నగరంలో పరిగా ఒకరోజుకూడా విశ్రాంతి తీసుకోకుండా శ్రీ త్రివేది నిన్న తిరిగి 200 మైళ్లు ప్రయాణించారు. మహబూబ్ నగరం జిల్లాలో పర్యటిస్తూ వివిధ అభివృద్ధి కార్యక్రమాలు గమనించారు. కల్వకుర్తి జాతీయ వికాస విస్తరణ కేంద్రాన్ని నిన్న సందర్శించారు.

పురపాలక సంఘం సమర్పించిన స్వాగతానికి సమాధానమిస్తూ శ్రీ త్రివేది యిలా అన్నారు:

"గ్రామీణ ప్రాంతాల పర్యటనే ముఖ్యాభివృద్ధి యీ పథకం ప్రధాన లక్ష్యం. ఆత్మనిర్వాసం, సమిష్టికృషి పట సమ్మేళనం కలిగించడం మొదటి దర్శ్య ఈ ఉద్యమం జయప్రదం కావాలంటే ప్రజలకృషే ముఖ్యం ఉద్యోగుల పనివారికి సలహానిచ్చి సేవచేయడమే. ప్రతివారు యీ పథకం తమదిగా భావించుకుంటే జయప్రదమవుతుంది"

"జిల్లా ఉద్యోగులు తమ సలహా, సహాయం యివ్వడానికి సిద్ధమే కనుక గ్రామస్థులే యీ పథకం పూర్తి ప్రయోజనాలు పొందడానికి ముందుకు రావాలి. ఉద్యోగులుకూడా తాము ప్రజల సేవకులమన్న భావం అలవర్చుకోవాలి ప్రజలతో నిరంతరం సంబంధం పెట్టుకోవాలి ఈ ఏడాదిలో జరిగిన కృషి కేవలం ప్రారంభకృషి మాత్రమే. ఇంకా ఎక్కువ పనిచేయాలి"

"నీటి పరఫరా, విద్యుచ్ఛక్తి కావాలని కోరారు అయితే యిది లక్ష్యమయ్యేదాకా కష్టాలను ధైర్యంతో ఎదుర్కోవాలి. నిరాశ, నిస్పృహలకు తావులేదు. విద్యుచ్ఛక్తి పరఫరా విషయమై ప్రభుత్వానికి తెలియజేస్తాను. నీటి పరఫరా పథకానికి పురప్రజలు ఎంత యిష్టపడితే అంత యివ్వగలరో తేల్చుకోండి ప్రభుత్వం విలయిన సహాయం అందిస్తుంది."

గవర్నరు సందర్శించిన మొదటి గ్రామం కున్నూరు. జిల్లా కలెక్టరు శ్రీ జి. వి. భట్ వెంట వున్నారు. క్రొత్తగా నిర్మించిన 80 ఇండ్లను గవర్నరు చూశారు.

తరువాతి హార్మిడ్ గ్రామం చూశారు గ్రామస్థులు స్వాగతపత్రం సమర్పించారు. అందులో వారి కోర్కెలు గ్రామానికి పెందటిసారిగా రవాణా తమ భాగ్యమనీ, ఆంధ్ర గవర్నరుగా రాష్ట్రాభివృద్ధికి కృషిచేసిన శ్రీ త్రివేది ఇప్పటి ఆంధ్రప్రదేశ్ సౌభాగ్యానికి కృషి చేస్తారని ఆశిస్తున్నామనీ వారు తెలిపారు.

గ్రామస్థులు స్వయంకృషితో ఒక రోడ్డు నిర్మిస్తున్నారు. పంచాయతీ భవనంకూడా నిర్మించారు. గవర్నరు దానికి ప్రారంభం చేశారు.



భారత అమెరికాల యుద్ధకర్షక విద్యాభివృద్ధి పథకం క్రింద అమెరికాలో తిరుగుతున్న శ్రీ టి. కె. కనుల, ఈ పథకం పేరుమీద దేశవాళీ అక్షరాల్లో భారత అమెరికా యుద్ధకర్షకులకు చూపుతున్నది.

ఢిల్లీలో హజరత్ ఖ్వాజా నిజాముద్దీన్ ఔలియా 651 వ జయంతిరోజు నిజాముద్దీన్ దర్గా అధిపతి పీర్ జామిన్ నిజామి, రాష్ట్రపతికి తబ్రుల్ (ప్రసాదం) ఇస్తున్నారు.

ఇచ్చంపల్లి పోచంపాడు ప్రాజెక్టులు నిర్మాణావసరం

రాష్ట్రప్రభుత్వం దర్యాప్తు చేయించాలని

కేంద్ర ఇంజనీరు శ్రీ కె. ఎల్. రావు సలహా

హైదరాబాదు, నవంబరు 26: ఆంధ్ర ప్రదేశ్ లో గోదావరిపై కట్టవలసిన ఇచ్చంపల్లి, పోచంపాడు ప్రాజెక్టులు రెండూ రెండుకాళ్లవంటివి. వీటి పరిశోధనకు రు 50 లక్షలు అవుతుంది. ఈ మొత్తాన్ని రాష్ట్రప్రభుత్వము సంపాదించి ఇందు విషయమై తగుచర్య తీసుకోగలదని ఆశిస్తున్నాను' అని కేంద్ర ప్రభుత్వ జల విద్యుత్ శాఖ సభ్యుడు డా॥ కె. ఎల్. రావు నిన్న సాయంత్రం ఖైరాబాద్‌లోని ఇంజనీర్ల సంఘములో మాట్లాడుతూ చెప్పారు.

డా॥ రావు ఇలా అన్నారు "ఇచ్చంపలి వద్ద గోదావరిపై 150 అడుగుల ఎత్తున ఆనకట్ట కట్టి 160 లక్షల యకరాల్లో నీటిని నిలువచేయవచ్చు. 8½ లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయవచ్చు. అప్పుడిక ప్రపంచములో పెద్దదైన బోల్డర్ ఆనకట్టకు రెండోదిగా తయారు అవుతుంది గోదావరిలోయలో ఆనకట్టలు అన్నీ కట్టితే 7½ లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది"

"ఈ రెండు ప్రాజెక్టులను సమగ్రముగా దర్యాప్తు చేయించాలి. ద్వితీయ పంచవర్షప్రణాళికలో ప్రాజెక్టులపరిశోధనకు 6 కోట రూపాయలు కేటాయించారు. కంగలోకన్నా గోదావరిలో నీరు హెచ్చు ప్రవహిస్తుంది. గోదావరి లోయలో 40 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి అవకాశం ఉన్నది.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశించిన తర్వాతే గోదావరి పూర్తి వాహిని అవుతుంది. ఎక్కువ నీరు యిక్కడే వదిలో చెరుతుంది. ఆంధ్రప్రభుత్వం గోదావరి ప్రాజెక్ట పరిశోధనకు ఎక్కువగా శ్రద్ధవహించాలి

కృష్ణలోకి మళింపు

"పోచంపాడు ప్రాజెక్టువల్ల హెచ్చు నీటిని నిలువచేయ వీలులేకపోయినా ఎక్కువమైన గోదావరి పథకానికి అది నీలువగా ఉండగలదు. గోదావరి నీటిని వినియోగించుకోగా రెండుకోట్ల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి కృష్ణలోకి మళింపు తరువాత ఇవ్వవచ్చు"

పథకం ప్రణాళికలో 20 కోట్లకు మించిన ప్రాజెక్టులు 9 ఉన్నాయి 6 కంగలో యిలో మరి మూడు కృష్ణలోయలోకు ఉన్నాయి. ఈ తొమ్మిదికి రూ 700 కోట్లు అవుతుంది. 110 లక్షల ఎకరాలభూమి సాగు అవుతుంది. 5 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి వస్తుంది. ఆంధ్రలో 1958 లో 25 కోట్లు వరకువల్ల పథకం వచ్చింది.

రెండు ప్రణాళికలూ చేర్చిన 8 ప్రాజెక్టులకు 275 కోట రూపాయలు అవుతుంది. ఇందులో ఏవీ ప్రారంభించలేదు. మూడవ ప్రణాళికలో రు 1500 కోట్లలో 80 ప్రాజెక్టులు కట్టదలిచారు."

పాకిస్తాన్ నుంచి వచ్చినబ్యాంకులఆస్తి

సంయుక్తసంఘ శిపార్సులకు పాక్ నిరాకరణ

ఢిల్లి, నవంబరు 27: భారత, పాకిస్తాన్ బ్యాంకువ్యాపార ఒప్పందం ప్రకారం ఏర్పాటుచేసిన సంయుక్త కార్యాచరణసంఘ నివేదికను పాకిస్తాన్ చేపట్టకుండా అంగీకరించడానికి ఒప్పుకోలేదని లోక్ సభలో శ్రీ బహదూర్ సింగ్ ప్రశ్నకు మధ్యాహ్నం రెవిన్యూ, రక్షణపద్దులశాఖా మంత్రి శ్రీ సుబా చెలిపారు ఈ నివేదికను భారత ప్రభుత్వం ఆమోదించి, అక్టోబర్ లో పాకిస్తాన్ అభిప్రాయాన్ని కోరారనీ ఆయన తెలిపారు.

ఈ నివేదిక అధికంగా భారతీయ బ్యాంకులకే కలిస్తుందనీ, అందువల్ల దీనిని అమలులో పెట్టడం పాకిస్తాన్ ఒప్పందంపై ఆధారపడి ఉందనీకూడా ఆయన అన్నారు. భారతీయ బ్యాంకుల స్వాధీనంలోని ఇరాక్షి ఒకటి, క్షిరాక్షి రెండుకోట్ల రూపాయలు విలువైనవని పాకిస్తాన్‌లో ఉన్నదనీ, పాకిస్తాన్ బ్యాంకులకు మనదేశంలో అరు లక్షలు మాత్రమే ఉందనీ తెలిపారు.

పశ్చిమ పాకిస్తాన్‌లోని తమ శాఖలను అమ్మివేయాలని పాకిస్తాన్‌నించి భారతదేశానికి వచ్చిన అయిదుబ్యాంకులు మాత్రం కోరాయనీ, వీటి తమ ఆస్తుల మొత్తం 28 లక్షల 76 వేల రూపాయలకు మించి ఉండదనీకూడా డా॥ సుబా తెలిపారు.

పాక్ ఆఫ్ఘన్ తగాదా పరిష్కార మార్గం

కరాచిలో సంప్రదింపులు: ఆఫ్ఘన్ ప్రధాని సూచన

కరాచీ, నవంబరు 26: జాతుంసు సూత్రాలు, సమితి సూత్రాలు అంతర్జాతీయ వ్యవహారాలకు ప్రాతిపదికలు కావాలని, ఆ సూత్రాలను అనుసరించి పాక్-ఆఫ్ఘన్ తగాదాలు కూడా తీరవలసి వున్నదని, ఆఫ్ఘన్ ప్రధానమంత్రి సర్దార్ దావూద్ ఖాన్ నేడు ఇచ్చట వివరించారు.

ఈయన ఇక్కడకు వచ్చి రెండు రోజులైంది. ఈ రెండో రోజున ఆయన పాక్ అధ్యక్షుడు ఇస్కందర్ మీర్జాను, ప్రధాని సురవర్దీని మాటాడారు. శ్రీ మీర్జాతో ఒక గంట సేపు, శ్రీ సురవర్దితో 40 నిమిషాలసేపు ఈ సంతిశాలు జరిగాయి. ఆ అనంతరం విలేకరులతో పాకిస్తాన్ గవర్నరు శ్రీ గుర్మానీ, ముఖ్యమంత్రి డాక్టర్ ఖాన్ సాహెబ్‌లతో గూడా ఈయన మాట్లాడారు.

ఇంతవరకు ఈ సమావేశాలు జరిగిన తీరు గురించి, ఇతర విషయాలను గురించి, అవి ఎలా తిగాదాలదాకా పోలేదని తెలుస్తున్నది.

ఈ సమావేశాలు ఇంతకాలానికి స్నేహపూర్వకంగా జరిగాయట.

తిరువేంద్రంలో హైకోర్టు సత్యాగ్రహం

80 మంది అరెస్టు

తిరువేంద్రం, నవంబరు 26: కేరళ హైకోర్టు బెంచిని ఏర్పాటు చేయాలని జరిపే ఆందోళనలో ఈ వేళ 80 మందిని అరెస్టు చేశారు. వీరిలో 12 మంది న్యాయవాదులు అరెస్టు అయినవారిలో తిరువాన్కూర్, కొచిన్ మాజీ కాంగ్రెసు మంత్రి శ్రీ యస్. పంజరామన్ కూడా ఉన్నారు.

న్యాయస్థానం లోనికి జాయుమూర్తులను వెళ్ళనీయకుండా వీరు పికెటింగ్ చేశారు

హైకోర్టు బెంచి ఏర్పాటు విషయం భారత ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసికోలేదనీ, అందువల్ల ఆందోళనను వాయిదా వేయమని కోరినా ఫలితం కలగకపోవడం గవర్నరు డాక్టర్ బూర్గుల రామకృష్ణరావు సంతాపం తెలియజేశారు.

తమ తీర్మానం మానుకోవడం వల్ల ఫలితం కలుగుతుందే కాని ఆందోళన చేయడం వల్ల వచ్చేది ఏమీ లేదని ఆయన అన్నారు.

గుమాస్తాల సమస్యల పరిష్కార కృషి

ఉద్యోగులు తోడ్పడాలని మంత్రి సూచన

హైదరాబాదు, నవంబరు 26: ఆంధ్ర ప్రదేశ్ పరిశ్రమలమంత్రి శ్రీ వి. బి. రాజు నిన్న సికింద్రాబాదు గుమాస్తాసంఘం తలుపు చేసిన పత్కారానికి సమాధానం చెబుతూ త్వరలో పేయజమానుల, పనివారుల, ప్రభుత్వ కార్మికుల ప్రతినిధుల సమావేశం జరిపించి క్లిష్టమైన సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు.

పథకు గుమాస్తాసంఘ అధ్యక్షుడు శ్రీ పెంటయ్య అధ్యక్షతన సభ జరిగింది.

మంత్రి ఇలా అన్నారు: "సత్యమైన మార్గంలో యజమానులూ, పనివారూ ఆలోచిస్తే తగాదాలను పరిష్కారం చేసుకోవచ్చు. మధ్యతరగతి కుటుంబాల జీవనప్రమాణం పెరగవలసి వస్తున్నదని వ్యవస్థలో ఇది బాధ్యత. ఫ్యాక్టరీ పనివారికి గుమాస్తాలకూ లేదావుంది. గుమాస్తాలు దుకాణాలలో యజమానులకూ ఉద్యోగులకూ మధ్య పనిచేయాలి. ఉభయులకూ పారుమస్యం ఉంటే గుమాస్తా సమస్య పరిష్కారమవుతుంది. ఇందుకు ప్రభుత్వం చేసే కృషిలో ఉద్యోగులు సహాయం చెయ్యాలి."

కార్యదర్శులు ఆర్. కోటేశ్వరరావు, మహేంద్రశాస్త్రి గుమాస్తాల ఇబ్బందులు వివరించారు

కళాకారులకు ప్రోత్సాహం

ప్రజలే బాధ్యతవహించాలని ముఖ్యమంత్రి భావం

హైదరాబాదు, నవంబరు 26: జానాగార్జునసాగరం మొదలయిన పోట్ల శిల్పకళలలోను, చిత్రలేఖనంలోను, ప్రాచీన ఆంధ్ర కళాకారులు నిర్దేశించిన ఉత్తమరీతులను అవగాహన చేసుకొని నేటి కళలను ఉన్నతస్థాయికి తీసుకుపోవాలని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు హైదరాబాదు కళా సమితి అధ్యక్షుడు ప్రభుత్వ లలితకళల కళాశాల విద్యార్థిసంఘం ఏర్పాటు చేసిన చిత్రకళా ప్రదర్శనను ప్రారంభిస్తూ చెప్పారు. ఉజ్వలమైన ప్రాచీన భారత సంస్కృతిని స్ఫురణకు తెచ్చుకోవాలని కోరారు. ఇంకా యిలా అన్నారు.

"గతంలో జమీందారులు, రాజులు కళలను పోషించారు. కాని నేడు అవన్నీ రద్దవడంతో ఇక అ బాధ్యత ప్రజలమీద ప్రభుత్వంమీద పడింది. అయితే ప్రభుత్వానికి యీకళలు, నృత్యం, మొదలైనవాటికంటే ముఖ్యమైనవాటిని ఎన్నిటిని గురించో శ్రద్ధ తీసుకోవలసి వున్నది."

"కళాకారులు, చిత్రకారుల లక్ష్యం ధనార్జనమాత్రమే అయితే, కళ లక్ష్యం దెబ్బతిన్నదన్నమాటే. అయితే వారి కృషికి తగిన ప్రతిఫలం ప్రోత్సాహం వుండాలి. భవిష్యత్తులో ఇంకా ఉత్తమ సంప్రదాయాలు పృష్ఠిందడానికి వారికి దోహదం చేసినట్లవుతుంది."

హైదరాబాదు చిత్రకళా సమితి అధ్యక్షుడు శ్రీ యల్ యస్. సుప్రా ప్రారంభంలో స్వాగతమిస్తూ ప్రజలలో కళాభిరుచి పెంపొందించేందుకు తమ సమితి కృషి చేస్తున్నదన్నారు. ఇటువంటి ప్రదర్శనలను తరుచు తమసమితి ఇతరసంఘాల సహకారంతో ఏర్పాటు చేయిస్తుంటామన్నారు.

కళాశాల కార్యక్రమాల గురించి ప్రిన్సిపాల్ శ్రీ విశ్వనాథముఖర్జీ నివేదిక సమర్పించారు ప్రజల జాగరకతకు వారి కళాభిరుచి చిహ్నమనీ అంగుళాని దీనికి సంబంధించిన విద్య ఎక్కువగా బోధించాలని కోరారు.

ఈకళాశాల 1940 లో పాఠశాలగా నెలకొల్పారు. పదేళ్ళ తరువాతి యీ పాఠశాలలోని చిత్రవృత్తుల విభాగాన్ని మార్చి చిత్రకళ, శిల్పకళ, ప్రవేశపెట్టారు. గతసంవత్సరం లలితకళల కళాశాలగా రూపొంది 220 మందికి శిక్షణ యిస్తోంది

ప్రస్తుతం ఏర్పాటుచేసిన ప్రదర్శనలో 170 చిత్రాలు, శిల్పాలు, ఇతర కళాఖండాల నమూనాలు వుంచారు.

బాగ్దాద్ సంధికూటమి

పాక్ ప్రధాని ప్రయత్నాలు విఫలమైనాయట

కరాచీ, నవంబరు 26: బాగ్దాద్ సంధితో బ్రిటన్ సంబంధం ఇంకా స్థంభించేవున్నదని డాన్ పత్రిక వ్రాస్తున్నది.

ఈనెల 17 న లాహోరులో జరగే ఈ సంధి రాజ్యాల అవధి సమావేశానికి బ్రిటన్‌ను ఆహ్వానించడం పడకపోవచ్చునని పాక్ ప్రధాని శ్రీ సురవర్దీ అన్నట్లు ఈ పత్రికా విలేఖరి వ్రాస్తున్నాడు.

బాగ్దాద్ సంధిలో శ్రీ సురవర్దీ ఉత్సాహము, అన్ని ముస్లిం రాజ్యాలను ఇందులో చేరేట్లు చెయ్యాలన్న ప్రయత్నము ఎదురూ కొరగాకుండా పోతున్నట్లు గూడా ఇక్కడ పరిశీలకులు భావిస్తున్నారు.

లాహోరులో జరుగుతున్న ముస్లిం లీగ్ కార్యకర్తల సభలో మాటాడుతూ శ్రీ చుంద్రీగార్ పాక్ ప్రభుత్వం విదేశంగా విధానాన్ని తీవ్రంగా ఖండించారు.

రేవు కార్మికులు సమ్మె చేయడం తగదు

అ. భా. రేవు కార్మికసంఘ ఉపాధ్యక్షుని విజ్ఞప్తి

హైదరాబాదు, డిసెంబరు 26. ఒక రేవులోని కార్మికుల పరిస్థితులూ మరొక రేవులోని కార్మికులసమస్యలూ ఒకేవిధంగా ఉండవు రేవు కార్మికుల కోరికలు ప్రభుత్వపరిశీలనలో ఉన్నాయి. కనుక కమ్యూనిస్టుల అన్యాయాన్ని పని చేస్తున్న రేవు కార్మికుల సంఘం అఖిలభారత కార్యవర్గం డిసెంబరు 8 న తేదీన సమ్మెచేయడం కేళాధ్యక్షుని కి అటం కమని వివరించుతూ అఖిల భారత రేవు కార్మికుల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ వి. జి. ఎస్ ఎ. నరసింగరావు ఒక ప్రకటన చేశారు. ఈ సమ్మెలో పాల్గొనవద్దని విశాఖరేవు కార్మికులకు ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

డిసెంబరు 8 న విద్యా సలహాసంఘ సమావేశం

హైదరాబాదు, నవంబరు 26: పాఠశాలవిద్య పునర్నిర్మాణం వ్యవహారం విద్యాశాఖ కార్యదర్శి శ్రీ అయ్యంగార్, డైరక్టరు శ్రీ డి. ఎస్ రెడ్డితో మంత్రి శ్రీ ఎస్. బి. పి పట్టాభి రామారావు ఇవాళ చర్చించారు.

విద్యా సలహాసంఘం సమావేశం డిసెంబరు 8 న విశాఖపట్టణంలో జరపాలని నిర్ణయించారు. డిసెంబరు 8 న వాల్తేరులో జరిగే ఆంధ్ర విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో విద్యాశాఖ మంత్రి పాల్గొంటారు.

పట్టభద్ర ఉపాధ్యాయుల ప్రాథమిక పరీక్షా గ్రంథాలు

మద్రాసు నవంబరు26: రాబోవు సంవత్సరం ఫిబ్రవరిలో పట్టభద్ర ఉపాధ్యాయులకు ఇంగ్లీషులో జరిగే ప్రిలిమినరీ పరీక్షకు హాజరు కావలసిన అభ్యర్థులు చదువవలసిన గ్రంథాలతోపాటు యీ క్రింది రెండు గ్రంథాలుకూడా చదవాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పరీక్షల కమిషనరు సిఫార్సు చేస్తున్నారు.

(1) ఆంగ్లవాఙ్మయ సంగ్రహ చరిత్ర - (రచయిత ఎమిలిలెగాస్సు)—(2) ఆంగ్ల వాఙ్మయానికి సంబంధించిన సంగ్రహ అక్షుఫర్డు నిఘంటువు. ఈ రెండు గ్రంథాలు అక్షుఫర్డు విశ్వవిద్యాలయ ముద్రణాలయం ప్రచురణలు.

చంద్రకాంతశిలాఫలకాలపై త్యాగరాజ కృతులు

తంజావూరు, నవంబరు 26: విద్వాన్ అరియకుడి రామానుజయ్యంగారు తిరువాయూర్, శ్రీ త్యాగరాజుని ఆలయంలో గురువారం హాయంత్రం 82 దలువరార్థమీద చెక్కిన 108 త్యాగరాజుకృతుల ఫలకాలను ఆవిష్కరించారు. ఈ పథకు హిందూ ఆఫ్ స్టెంటు ఎడిటరు శ్రీ యస్. రఘుజాన్యయ్యర్ అధ్యక్షత వహించారు.

హైదరాబాదు, నవంబరు 26: జానాగార్జునసాగరం ప్రాజెక్టు నిర్వహణ మండలి ప్రధానాధికారి శ్రీ ఎస్. వరకృష్ణ సచివాలయంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిని కలుసుకొని జానాగార్జునసాగరం ప్రాజెక్టు నిర్వహణ మండలి కార్యకలాపాలను వర్ణించారు.

కాల్గేట్ క్లోరోఫిల్ టూత్ పౌడర్

వాడితే

సజైతన్య క్లోరోఫిల్‌వల్ల పాండే పూర్తి ప్రయోజనాలు



మీకే మైనా మంచి జరిగితే సజైతన్యక్లోరోఫిల్ ఒక్కదానివల్లనే!

దుర్గంధ నివారణ! నోటలో చెడు వాసన పుట్టనివ్వదు. త్వరగా, పూర్తిగా మరిచేసి, నోటిని శుభ్రంగా వుంచుతుంది.

దంతక్షయంనుంచి రక్షణ! ప్రమాదకరమైన అమ్లాలను తొలిగిస్తుంది.

చిగుళ్లను గట్టి పరుస్తుంది! చిగుళ్ల రక్షణ క్లోరోఫిల్‌వల్ల చేకూరుతుంది.

* నిజానికి కలగిపోయే క్లోరోఫిలికలు కలిగి

DX-472 TG

క్రొత్త

డన్‌లప్ రోడ్‌స్టర్

భారతదేశపు రస్తాలకు శ్రేష్ఠమగు టైరు

కష్టమైన పనులకు ఆదర్శమైనది

డన్‌లప్ ట్రాక్‌మాస్టర్

DX-472 TG

అలసటను తేనీరుతో పోరాడండి



అలసటను తీర్చుకొనడానికి తేనీరు సేవనం మంచి మార్గమని ప్రపంచమంతటా రోజురోజుకూ ఎక్కువగా ప్రజలు విశ్వసిస్తున్నారు సాటి పని వారితో సౌమ్యంగా, కులాసాగా — వ్యవహరించేందుకు తగిన ఉత్సాహాన్ని అది కలిగిస్తుంది అందువేత, కేవలం అది విదో ఒక పానీయం మాత్రమేకాదు — స్నేహ జలధికి తీ ఛారధి.

నేను టీనే—కార్మికుల స్నేహితుడను

TEA BOARD INDIA

NR 10

గంటల పంచాంగం

శ్రీ దుర్ముఖి సం॥ కార్తిక బ॥ ఏకాదశి 1956 నవం॥ నవంబరు 28 బుధవారం బు॥ ఏకాదశి 18-38 తెల్ల 10-56 వర్జ్యం 16-56 ల 20-32 వ.
బహు॥ ద్వాదశి నవంబరు 29 గురువారం సూ॥ ద్వాదశి 18-1 చిత్ర 10-54 వర్జ్యం 16-55 ల 18.18 వ.

ఆంధ్రపత్రిక

ఒకరికి యని యొకరుండెడి
కలవల్ల నుత్పాతము గల మనంబున కగు మ
కొరుకుండు నని పేయుటనిని
కలగుటయును కరమదర్శ నవమంబెన్నెన్
(మహాభారతము)

శ్రీ దుర్ముఖి సం॥ కార్తిక బ॥ ఏకాదశి
బుధవారం

రైల్వే మంత్రి రాజీనామా

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి రైల్వే మంత్రి పదవికి రాజీనామా ఇచ్చారు. అరియలూరు రైలుప్రమాదం వీరి రాజీనామాకు ముఖ్యకారణము. ఈ ప్రమాదానికి వారికి ప్రత్యక్ష బాధ్యత లేదు. కాని ప్రమాదాలను నివారింపవలసిన బాధ్యత వారికి రైల్వేమంత్రిగా ప్రత్యక్షంగా నూ, పరోక్షంగానూ వున్నది. ఆ బాధ్యతను గుర్తించారు గనుకనే రెండుమాసాల క్రితం మహబూబ్ నగరం వద్ద ఇదే పరిస్థితులలో ప్రమాదం జరిగినప్పుడు తమ రాజీనామాను ప్రధానమంత్రికి సమర్పించారు. ప్రధాన మంత్రి అప్పట్లో శ్రీ శాస్త్రి రాజీనామాను అంగీకరించలేదు. మహబూబ్ నగరం ప్రమాదం సమయంలో శ్రీ శాస్త్రి రాజీనామాను అంగీకరించకపోవడానికి, అరియలూరు ప్రమాదం జరిగిన వెంటనే రాజీనామాను అంగీకరించడానికి కారణాలను ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ లోక్‌సభలో వివరించారు. ప్రధాన మంత్రి లోక్‌సభలో ప్రకటించినట్లు క్రిందటి ఒకటి రెండు సంవత్సరాల్లోనూ జాతీయమైన రైలు ప్రమాదాలు మూడు సంభవించినవి. ఈ మూడు ప్రమాదాలు ఒకేరకమైన పరిస్థితులలో సంభవించినవి. ఈ ప్రమాదాలకు రైల్వే మంత్రి బాధ్యుడు కాకపోయినా, ప్రమాదాలు జరగకుండా, ప్రయాణాలు నిరపాయకరంగా సాగేటట్లు చూడవలసిన బాధ్యత రైల్వే మంత్రిదే.

ఇటీవల జరిగిన ప్రమాదాలు మూడున్నూ ఒకే రకమైన పరిస్థితులలో ఒకే విధంగా జరిగినవి. నదులపై, వాగులపై వంతెనలు వరదల కారణంగా దెబ్బతినడం, వంతెనల స్థితిని రైల్వే అధికారులు ముందుగా తెలుసుకోకపోవడం ఈ ప్రమాదాలకు కారణం. మహబూబ్ నగరం ప్రమాదానికి పూర్వమే, దేశంలోని రైలుమార్గాల వంతెనల స్థితిని పరిశీలించడానికి ఇంజనీర్లను నియమించారు. వంతెనల పరిశీలన కార్యక్రమం ప్రారంభమైనది కూడా. కాని ఈ పరిశీలన కార్యక్రమం త్వరగా పూర్తి కావడానికి, ముందు ఏవో రైలుమార్గాల్లో ఈ పరిశీలన జరగాలో ఆక్రమం నిర్ణయించడానికి రైల్వేశాఖ చర్యలు తీసుకొనలేదు. మహబూబ్ నగరం ప్రమాదం సందర్భంలో వంతెనలస్థితి పరిశీలన వర్షాకాలం పూర్తిఅయ్యేలోపున జరగాలని, ప్రతి రైల్వే ఖండలానికి మూడు నాలుగు పరిశీలన సంఘాలను నియమించి ఈ పరిశీలన కార్యక్రమాన్ని శీఘ్రంగా ముగించడం అవసరమని సూచించాము. ఆ పని పూర్తి అయ్యేవరకూ, ప్రతి వంతెనపద్దా పహారా ఏర్పాటుచేయడం అవసరమని కూడా సూచించాము. ఈ విధమైన ప్రమాద నివారణ చర్యలను తీసుకొనగలమని రైల్వే మంత్రి హామీ ఇచ్చారు. అలాంటి చర్యలను రైల్వే అధికారులు ఇంతవరకూ తీసుకొనలేదని అరియలూరు ప్రమాదం వల్ల స్పష్టమైనది.

కొందరు సూచించినట్లు ఈ ప్రమాదాలకు పూర్తి బాధ్యతను వహింపవలసినది రైల్వేమంత్రికంటే, రైల్వేల నిర్వహణకు ఏర్పడిన రైల్వే బోర్డు. రైల్వే మంత్రి రాజీనామా ఇవ్వడానికి పూర్వం ఈ బోర్డును పునర్విమర్శించవలసినది. రైల్వేబోర్డుతో బాటు ఈ ప్రమాదాలకు బాధ్యతను కొంతవరకు రైల్వే పనివారు కూడా అంగీకరింపవలసి వుంటుంది. వంతెనల స్థితిగతులను విచారింపవలసిన ఇంజనీర్లు, వంతెనలు ప్రమాద కారకములవుతున్నవని గ్రహించి రైళ్లను వంతెనలపై నడపడంలో ఎంతో శ్రద్ధ వహింపవలసినవారు ఈ ప్రమాద బాధ్యతను కొంతవరకైనా అంగీకరింపక తప్పదు.

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ప్రవర్తన ప్రశంసనీయమే గాక, కేంద్ర, రాష్ట్రమంత్రులందరికీ కూడా ఆదర్శ ప్రాయముగా వున్నది. శ్రీ శాస్త్రిని గురించి, వారి రాజీనామా గురించి ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ లోక్‌సభలో చెప్పడించిన అభిప్రాయాలతో ఏకీభవించనివారు గాని, శ్రీ శాస్త్రి రాజీనామాకు వారివలెన విచారింపనివారు గాని వుండరని చెప్పవచ్చును. శ్రీ శాస్త్రి రాజీనామా రైల్వే అధికారులకు, రైల్వే పనివారలకు కర్తవ్యాన్ని బోధించగలదని ఆశించుచున్నాము. ఈ ప్రమాదాలకు వారు కారణం కాదు కనుక వారి రాజీనామావల్ల రైల్వే ప్రమాదాలు పూర్తిగా నివార్యమగునని భావించడం పొరబాటు. శ్రీ శాస్త్రి ఆ ఉద్దేశంతో రాజీనామా ఇవ్వలేదు. రైల్వేల నిర్వహణకు బాధ్యులైన వారందరు, తమ బాధ్యతలను విధులను గ్రహించడానికి దోహదం చేయగలదనే విశ్వాసంతో శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి రైల్వేమంత్రి పదవికి రాజీనామా ఇచ్చారు.

శ్రీ శాస్త్రి ప్రభుత్వం నుంచి వైదొలగడం రాష్ట్రాలికమేనని, వారి కార్యదక్షత, సేవానిరతి, ప్రభుత్వానికీ, ప్రజలకు తిరిగి వినియోగానికి రాగల వని ఆశించుచున్నాము.

రాష్ట్రకాంగ్రెసు ప్రతినిధుల పర్యటన

తెనాలి, నవంబరు 26: ఆంధ్రలోని పార్లమెంటు నియోజకవర్గాలలో కాంగ్రెసు తరఫున కన్నే ఎన్నికలకు నిల్చబడిన అభ్యర్థులను సూచించేందుకు రాష్ట్రకాంగ్రెసు నియమించిన ప్రతినిధులు శ్రీయుతులు కె. విజయభాస్కరరెడ్డి, వి. వి. రమణయ్యగారలు ఈనెల 28 నుంచి గుంటూరుజిల్లాలో పర్యటిస్తారు. వారి పర్యటన కార్యక్రమం: 28 న వరపరావుపేట. 29 న గుంటూరు. 30 న తెనాలి. ఆయాప్రాంతాలలోని రాష్ట్రకాంగ్రెసు ప్రతినిధులూ, జిల్లా కాంగ్రెసు, పట్టణ కాంగ్రెసు కార్యకర్తలూ తదితరులూ ఈ ప్రతినిధులను ఆయా సభలలో కలుసుకుని తమ అభిప్రాయాలను తెలియచేయ కలసిందిగా కోరుతూన్నారు జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ జొన్నా అదినారాయణ ఒక ప్రకటనచేశారు.

మండల సంఘాలద్వారా సరిహద్దు తగాదాల పరిష్కారం

లోక్‌సభలో మంత్రి దాతార్ వివరణ
ఆంధ్ర మద్రాసు వివాదంపై ప్రశ్నలు

న్యూఢిల్లీ, నవంబరు 26: సరిహద్దుల తగాదాలను ఆయా రాష్ట్రాలు పరిష్కరించుకుంటేనే సరి. లేకపోతే మండల సంఘాలు జాతీయ పరిశీలించాలి. ఇదే భారత ప్రభుత్వ విధానం.

ఈ విషయం నేడు లోక్‌సభలో జరిగిన వ్యవహారాల ఉపమంత్రి శ్రీ బి. యన్. దాతార్ శ్రీ పి. రామస్వామి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

సరిహద్దుల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్-మద్రాసు ప్రభుత్వాలు సంఘాన్ని నియమించమని కేంద్రాన్ని కోరాయా అని అడిగగా ఆ సంగతి నిజమేనని తెలిపారు.

శ్రీ పి. రామస్వామి: ఇటువంటి సంఘాలు ఏర్పడితేకాని ప్రధాని హామీ నిచ్చారా?

శ్రీ దాతార్: ఆంధ్రరాష్ట్రం విలీనం పరిశీలించేటప్పుడు ఉభయ ప్రభుత్వాలు ఒక నిర్ణయానికి రాకపోతే పక్షంలో కేంద్ర ప్రభుత్వం కలగజేసుకోవలసిందని తెలిపాం.

శ్రీ పి. రామస్వామి: రాష్ట్రాల పునర్విభజన కమిటీ ఆంధ్రులు, మద్రాసు ప్రభుత్వాలు ఒక నిర్ణయానికి రాకపోతే పక్షంలో కేంద్ర ప్రభుత్వం కలగజేసుకుంటుందని తెలిపాం.

శ్రీ పి. రామస్వామి: రాష్ట్రాల పునర్విభజన కమిటీ ఆంధ్రులు, మద్రాసు ప్రభుత్వాలు ఒక నిర్ణయానికి రాకపోతే పక్షంలో కేంద్ర ప్రభుత్వం కలగజేసుకుంటుందని తెలిపారు. మీరు ఇటువంటి సంఘాలు ఏర్పడితేకాని ప్రధాని హామీ నిచ్చారా?

శ్రీ దాతార్: అంధ్రరాష్ట్రం విలీనం పరిశీలించేటప్పుడు ఉభయ ప్రభుత్వాలు ఒక నిర్ణయానికి రాకపోతే పక్షంలో కేంద్ర ప్రభుత్వం కలగజేసుకుంటుందని తెలిపాం.

శ్రీ పి. రామస్వామి: రాష్ట్రాల పునర్విభజన కమిటీ ఆంధ్రులు, మద్రాసు ప్రభుత్వాలు ఒక నిర్ణయానికి రాకపోతే పక్షంలో కేంద్ర ప్రభుత్వం కలగజేసుకుంటుందని తెలిపారు. మీరు ఇటువంటి సంఘాలు ఏర్పడితేకాని ప్రధాని హామీ నిచ్చారా?

శ్రీ దాతార్: అవి ఏర్పాటయినాయి. అన్ని సరిహద్దు తగాదాలు పరిష్కరిస్తాయి.

నమితి సైన్యాల పోషణ ఖర్చు

(1 వ పేజీ 4 కాలం తరువాయి)

బ్రిటిష్ ప్రభుత్వం తలపెట్టలేదనీ, ఇలాంటి పనియందు ఈజిప్టుప్రభుత్వం బ్రిటిషువారిని సహకరించవలసిన అవసరం ఇది అని కార్యదర్శి ప్రతినిధి ఆలీ ఫ్రెడీ కోచెన్స్ అన్నారు. బ్రిటిష్‌మాత్రం ఇలాంటి దురాగతానికి దిగకూడదన్నారు.

వివిధ ప్రశ్నలకు సమాధానంగా శ్రీ కోచెల్ ఇలా అన్నారు. "ఆఫ్రికాకు తిరుగు అనాగరికంగా ఎదుర్కొనే దుస్థితి బ్రిటిష్‌కు కలగదు. యుద్ధకాలంలో పౌరుల రక్షణకు సంబంధించిన 1949 జనీవా ఒప్పందాన్ని ఈజిప్టు ప్రభుత్వం ఉల్లంఘించింది ఈ ఒడంబడిక యుద్ధప్రకటన చేయక పనరం లేకుండా కలిగే ఆయుధ పోరాటాలకు కూడా వర్తిస్తుంది. బ్రిటిషు ప్రజలను వంచించి పనే ఈజిప్టు విధానం ఏదియో తెలియదు. మొత్తం బ్రిటిషుప్రజలు ఈజిప్టులో 18 వేలమంది ఉన్నారు.

ఈజిప్టునుండి 200 మంది ప్రయాణం

కయిరో రేడియో, నవంబరు 26: ఫ్రెంచి, ఇటలీ, గ్రీక్ ప్రజలు, యూరోపులు మొత్తం రెండు వందలమంది వరకూ ఒక ఫ్రెంచి నౌకలో ఇక్కడినుండి పోర్ట్‌సయీద్‌కు బయలుదేరారు.

ఇజ్రాయిల్‌నుండి టర్కీ రాయబారి ఉపసంహరణ

ఇస్తాంబుల్, నవంబరు 26: ఇజ్రాయిల్‌లోని రాయబారిని టర్కీ ప్రభుత్వం ఉపసంహరించింది పాలస్తీనా సమస్య న్యాయంగా పరిష్కారం అయ్యేవరకూ ఈ రాయబారిని తిరిగి పంపించేదిలేదనికూడా టర్కీ ప్రభుత్వం చెప్పింది. పాలస్తీనా సమస్య నిమిత్తి నిర్ణయాలప్రకారం పరిష్కారం కావాలనీ, అంతవరకూ ఈ వివాదంవల్ల ప్రమాదం తిగ్గదనీ పై ప్రకటనలో పేర్కొన్నారు.

సిరియాకు ఇరాక్ హెచ్చరిక

బాగ్దాద్, నవంబరు 26: ఇరాక్‌పై సిరియా పదేపదేజరిపే దండయాత్రలపై ఇరాక్ ప్రభుత్వం సిరియాను హెచ్చరించింది ఈ పోరాటాలు మానివేసి వరకూ తమ రక్షణకు విశ్వసనీయతల బట్టిటిని అవలంబిస్తామని ఇరాక్ తెలిపింది. ఈ ప్రకటనను ఇక్కడి సిరియా రాయబారికి అందజేశారు

గాజా నగరానికి మేయర్ నియామకం

టెల్ అవీవ్, నవంబరు 26. ఇజ్రేల్ ఆక్రమణలోఉన్న గాజా నగరానికి మేయర్‌ను, అరుగురు సభ్యులనూ నియమించినట్లు ఇజ్రాయిల్ సైనికగవర్నరు ప్రకటనచేశారు. ఈ నూతన మేయరు రషీద్ పాషా ఇదివరలో 15 సంవత్సరాలపాటు ఈ నగరమేయరుగాఉన్నారు. మారిన పురపాలకసంఘ సమావేశంలో పాల్గొనుతూ స్థానికపరిపాలన కొనసాగడానికి వీలుగా పరిస్థితి మెరుగైందని సైనిక గవర్నరు అన్నారు.

బ్రిటన్, అమెరికాలకు ఆస్ట్రేలియా సలహా

న్యూయార్క్, నవంబరు 26: ప్రపంచశాంతిదృష్ట్యా బ్రిటన్, అమెరికాలు విభేదాలను విస్మరించి, ఐకమత్యంగా మెలగాలని ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి శ్రీ కేసీ సమితిలో మాట్లాడుతూ విజ్ఞప్తిచేశారు. బ్రిటన్, అమెరికాలమైత్రి ఒక్క ఆసియాలకు మాత్రమే గాక, కమ్యూనిస్టేతర దేశాలన్నిటికీ ఎంతో ముఖ్యమనీ, ఈ దేశాలలో మాటికి మాటుపాట్లు ఏకమత్యం లేకపోతే శాంతిభద్రతలకు అవకాశం లేదనీ ఆయన అన్నారు.

ఆస్ట్రేలియా తెలివితక్కువగా వ్యవహరిస్తోంది

మెల్బోర్న్, నవంబరు 26: ఈజిప్టులో బ్రిటన్, ఫ్రాన్సుల జోక్యం ఎంతో ప్రమాదకరమైనదికాగా, ఆ దర్యాప్తు నిమిత్తించడం ఆస్ట్రేలియా ప్రభుత్వ తెలివితక్కువతనమే నని మెల్బోర్న్ విశ్వవిద్యాలయ ఆచార్యుడు విలియం మాక్మహాన్ అన్నాడు. ఇరుగుపొరుగువారైన అమెరికా ప్రజలు తీవ్రంగా ఆందోళనచెందే విషయమైనా నీతి, మర్యాదలు లెక్కలేకుండా బ్రిటన్, ఫ్రాన్సులను సమర్థించడం తగదనీ, సమితి అధికారాన్ని, ఇతరరాజ్యాల హక్కులనూ నాశనంచేసే చర్యను ఆసియా రాజ్యమైన ఆస్ట్రేలియా సమర్థించడం తెలివైన పని కాదని ఆయన అన్నాడు.

నూనె పరిశోధనకు రష్యా నిపుణులు

వచ్చే నెల 26 మంది రాక

న్యూఢిల్లీ, నవంబరు 26: తమ తమ అన్వేషణ కార్యక్రమాలలో పరోక్షంగా సహకరించుకు కచ్చేసల ముఖ్యలో 26 నుండి సోవియట్ నిపుణులు మనదేశానికి వస్తారు. ఇందుకు సంబంధించిన ఒప్పందంపై నేడు సంతకాలు జరిగాయి సోవియట్ ఎగుమతుల వాణిజ్య సంస్థ తరఫున శ్రీ వి. నెరీన్, భారత పరిశ్రమల సంచాలకుల కార్యదర్శి శ్రీ ఆర్. కె. కాంధయాని సంతకాలు చేశారు.

తూర్పురంగాలలో జరిగే పనులకు అన్వేషణ కార్యక్రమాలకు సంబంధించి ఖనిజసంపదల అన్వేషణ, వినియోగం గురించి చర్చించారు. తమ వాణి సోవియట్ నిపుణులభృందం ఒకటి మనదేశం పంపదల్చుకుంటుంది. వారి నీ భాగ్యులను పరిశీలించిన తరువాత సంపదలకాను ఒకపథకం రూపొందిస్తారు.

ద్వితీయ ప్రణాళికాకాలంలో ఖనిజ పథకంక్రింద రు 8060 లక్షలు ఖర్చు చేయాలని ప్రతిపాదించారు. ఈ పథకం ప్రకారం ప్రారంభంలో 174 మంది సోవియట్ నిపుణుల, సలహాదారులు, పరోక్షసహకారాలు స్వీకరిస్తారు. దేశమంతా పనిజరుగుతుంది. ఇప్పటికే కృషిలో పాల్గొంటారు.

వచ్చేనెలలో కానున్న 26 మంది నిపుణులకు అన్వేషణ, పరిశోధనాలలో పాల్గొనడానికి రు 14 లక్షలవుతుంది.

సముద్రంపై రష్యా ఆధిపత్యం

లండన్, నవంబరు 26: ద్వితీయ ప్రపంచ సంగ్రామం ముగిసిన లాగాయితు, రష్యా, మిగతాదేశాలు అన్నిటికంటే, ప్రాయిజర్లు, జీప్రాయిర్లను అధికంగా నిర్మించిందనీ, రష్యా ఇప్పటికే వాటిలోనుండి అప్పటికే వాటిలోనుండి పైలటులు జలాంతర్గాములు, యుద్ధనౌకలు ఉన్నాయనీ, ప్రపంచ నౌకాబలాలపై రచించిన ఒక ఉద్గ్రంథం (1956-57) ప్రకటించింది.

అమెరికా నౌకాబలం అత్యుత్తమమైనదనీ ద్వితీయస్థానం రష్యాకు లభిస్తుందనీ యీ గ్రంథం తెలియజేసింది.

పని కొదవని ఆయన అన్నాడు.

న్యూజిలాండ్‌లో సైనిక సమీకరణ రద్దు

వెల్లింగ్టన్, నవంబరు 26: సమితి దళం నిమిత్తం చేస్తున్న సైనిక సమీకరణను ఇక రద్దుచేయాలని న్యూజిలాండ్ ప్రభుత్వం నిర్ణయించింది. అంతర్జాతీయ దళంలో న్యూజిలాండ్ సైనికులను చేర్చుకోవ కన్నదని స్పష్టం అయినందనీ, ఇందువల్ల సైనిక సమీకరణను రద్దు చేస్తున్నామనీ ప్రధాని శ్రీ సిడ్నీహాలండ్ ప్రకటించారు.

కృష్ణగిరి తాలూకాలో తెలుగు తుపక

[కో-రా]

సీలం, సహజమైన జిల్లాగానే. అంగ్లేయులు తమ సైనిక కార్యక్రమాల దృష్ట్యా ఏర్పరచిన కృత్రిమజిల్లా. దీనిలో పరస్పర విరుద్ధ భౌగోళిక, లక్షణాలు—రెండు జిల్లాలు భాషలుగల మూడు ప్రాంతాలు ఏర్పడినవి. అవి. (1) ఉత్తరపు చిత్తరగల బాలాఘాట్ ప్రాంతము. దీనికి హోసూరుతాలూకా అని పేరు. ఇది ఒక పక్క కోలారు, మరియొక పక్క చిత్తూరు మొదలగు ప్రాంతాలను ఆనుకొనియుండు కర్ణాటకమైన తెలుగు ప్రాంతము. (పేరపల్లి హోసూరుతాలూకా కేంద్రము). రెండవది, జిల్లా మధ్యనుండు కొండరుపులు అను భాగము. దీనిలో కృష్ణగిరి, ధర్మపురి, హరూరు అను మూడు తాలూకాలు గలవు. ఈ భాగమునకు కృష్ణగిరి కేంద్రము. ఇది పూర్వము తెలుగువారి వేలుండి రాను, రాను తమిళ రాంగా మారినది. మూడవది తాళఘాటు ప్రాంతం. ఇదియే నిజమగు తమిళ ప్రాంతము. ఈ భాగం, పూర్వము కొంగువాడను కోయంబుత్తూరు నుండి దీనిని లాగి, ఆ సమయమున చిత్తూరు జిల్లాలో కలపి వుండిన బాగుండు. బాలఘాటు తెలుగుప్రాంతాలను పూడిచేసి, వారి పరిపాలనా సౌకర్యాన్ని పరిపుష్టంగాను చేస్తాయి కలగాపులగంగా యీ కృత్రిమమైన సేలంజిల్లాను ఏర్పరిచారు.

(ప్రస్తుతము చిత్తూరు జిల్లాలో గల పుంగనూరు పలమనేరు, పుత్తూరు, పెంకటగిరి కోట ప్రాంతాలు హోసూరు తాలూకాలో గలవియుండేందని జిల్లా గెజెటియరు కర్త పేర్కొనియున్నాడు.)

బారామహాల్ అంటే పంచదేశం కోటలు గల ప్రాంతమని అర్థము. ఆ కోట విప్పుటికినలవు. పూర్వము దీనిని పాలించిన విజయనగర రాయలు జగదేవరాయలు, పరిపాలనా సౌకర్యానికై యీ ప్రాంతాన్ని పంచదేశాలు గా విభజించి వివిధ తెగవారిని పరిపాలించేవారు. ఇవి పేటలు తన కుమారులకు యిచ్చివారియ పరంపరగా వచ్చుచుండు గాథల సుండియు, చరిత్రగ్రంథములు నుండియు తెలుస్తూ వున్నది. ఈజగదేవరాయల పంతితివారు బారామహాలు ప్రాంతంనుండి, నేలపూరు జిల్లాలోని చెన్నపట్టణము వరకు పాలించినారు. జగదేవ అను గ్రామము వారికి బారామహాలు ప్రాంతమున ముఖ్య పట్టణము. మరియు హోసూరు తాలూకాలోని రాయకోట, కత్తిగిరి, అంకుశగిరి అను గ్రామాలు కూడ కొంత కొంత కాలము వారికి ముఖ్య గ్రామాలుగ వుండినవట. జగదేవరాయల తెలుగు మనుసుకు బలిక పులానికి చెందినవారు. ఆతని వంశీకులు కృష్ణగిరి తాలూకా యందు బిళేచేరు గా నున్నారు. మరియు తాము జగదేవరాయల పంతితికి చెందిన వారమని పేర్కొనుటకు చెప్పుకొంటారు. పూర్వము జగదేవరాయల యుక్కడికి వచ్చి, శాస్త్రమేర్పరచినవుడు, అతనివద్ద కాలుగు గోలుకొండ జ్యోతిషుల బ్రాహ్మణ కుటుంబాలను తెప్పించుట, వారి సంతతివారు నేడిక్కడనున్నారు. మరియు అయిదువందలకాలుగు కుటుంబాలకు సంబంధించిన వంశ వృక్షములూ లభించినవి.

(1931 లో కనుర్తి మూర్కంగేకుల కళ్యగారు కష్టపడి ఆ వంశ వృక్షములను సంపాదించి, తమ పత్రికలో ప్రకటించారట) జగదేవి గ్రామము, కృష్ణగిరి గ్రామమునకు తూర్పున 7 మైళ్లలో నున్నది. జగదేవరాయలకు పూర్వము, యీ ప్రాంతాన్ని ఓఢ్రరాజగు పురుషోత్తమ గజపతి జయించాడట. అతని పేర యిర్వబడిన 'పురుషోత్తమ పేటకిని, పురము' అను అగ్రహారము కలదు. మరియు ఓఢ్రుల విజయమును సూచించు 'కాళింగపురము' అను గ్రామమునుకూడ పేపపల్లి పిర్కాలో నున్నది. మరియు కృష్ణగిరికి కొంత ఉత్తరమునగల 'మహారాజగడ' [అంగవమల] అను ప్రాంతమును, పూర్వము కంగుండి పుప్పను జమీందారికి చెందియుండినదనియు, కంగుండి జమీకి సంబంధస్థానపు పక్కడనే జరిగిందనియు, చరిత్ర తెలియుచేస్తూవున్నది.

ఈ విధంగా బారామహాలు ప్రాంతము కేశాబ్దాల పర్యంతము తెలుగు పాలేగాదులు ఏలబడినకింద నుండింది. బాలుకు యీ ప్రాంతాన్ని దక్కబరచి, ఘూరులను వ్యవహారాయ యోగ్యతలు లగాటేసి, కొలువులు మొదలగు నీటి పనులను కట్టించి, గ్రామాలు నిర్మించి, ప్రజారంజకంగా పరిపాలించారు. అందువలనే తెలుగు, పర్కాలు భాగంగా ఏర్పడింది పెక్కుమంది కవులు, పండితులు యిక్కడ నివసించి, గ్రంథాలు వ్రాసి, యీ పాలేగాదులకు అంకితమిచ్చి వారిచే గౌరవింపబడినారు. ఆ గ్రంథాలు కొన్ని యింకను గలవు. ఈ విధంగా కేశాబ్దాల తరబడి అవిచ్ఛిన్నంగా పాగి వస్తూవున్న యీ పరిస్థితి ఆంగ్లేయుల పరిపాలన ప్రారంభించగానే, తారుమారై పోయింది. ఇంగ్లీషు రాజభాషయైనంగన, తెలుగు మూలబడింది. దీనికితోడు, యిది తమిళజిల్లాలో అతుకబడింది. తమిళీకరించడానికి ప్రధానభాగుగా అయి వందున, తెలుగు మరల తలయెత్తలేక పోయింది. కాని యిది అంతయు క్రమక్రమంగా సంభవించింది. 1861 వరకు తమిళజిల్లాకు హోసూరు ముఖ్యపట్టణంగా వుండింది. ఆ పరుసుటుకు అరకపు యింకా పర్కాకు వ్యవహారాలకు యీ ప్రాంతమున భువనోగింపబడ లేదు. తెలుగే ప్రభుత్వభాషగానూ, కోర్టుభాషగానూ పుంటూ వచ్చింది. 1861 కి ఆవల, హోసూరును కదలి సేలమును జిల్లా ముఖ్య పట్టణం చేశారు. అప్పటినుండి తెలుగు తెలియని తమిళ అధికారులు క్రమంగా రాసాగారు. వారికి తెలుగు తెలియనందున క్రమంగా తమిళమునే అధికారభాషగా యిక్కడ కూడ చేశారు. అయినను ప్రజలు, మరియు గ్రామాధికారులు తెలుగులో పంపే విన్నపాలు, కొందరుగుమాస్తాలు కృష్ణగిరి తాలూకా ఆఫీసులో అంగీకరించి, వాటికి బదులుమాత్రం అరవములందు వ్రాసి పంపుతూ వచ్చారు అవల కొన్నాళ్లకు అదియు రద్దయింది. అందువలన పర్కాకు వారికి తెలుగులో పంపబడిన వ్యవహారాలను తమిళములు తెలిసిన వారిని ఆశ్రయించి, వారు వ్రాసిందేమో తమకు తెలియకున్నను వారికి విరివిగా ముడుపులు చెల్లించి, వ్రాయించుకొనవలసి వచ్చింది. ఇక కోర్టు వ్యవహారాలనుగురించి చెప్పనలసినదే లేదు. ప్రజలకు మరియు అరకక్షిదారులకు పడుము పెక్కుమంది న్యాయవాదులు కోర్టు పక్షులుగ తయారై, ప్రజలను పీల్చి, పిప్పిచేసి వేయసాగారు. కృష్ణగిరి తాలూకాలో అంతకవరపిసుండి కొన్ని తెలుగు పాఠశాలలుకూడ మూసివేయబడినవి. తమిళ అధికారులు కాలాదిగి నందునను, తమిళ ప్రభావము హెచ్చినందునను, యీ ప్రాంతంలో తమిళులు సంఖ్య త్వరత్వరగా పెరుగసాగింది. పాఠశాలలలో తమిళీకరణకు బీజాంకురాలు నాటబడినవి. ఈ కారణములవల తెలుగు తల్లిదండ్రులు మాతృభాషలో తమ పిల్లలకు విద్య నేర్పించుకొను అవకాశాన్ని కూడ పోగొట్టుకొన్నారు. నేడుకూడ అక్కడి పాఠశాలలలో పెక్కుమంది తెలుగుపిల్లలు అరకుజ్ఞానా చదువుకొనుచున్నారు. ఈవిధంగా తెలుగుప్రాంతంగా వుండిన కారాదుతాలూకా తమిళీకరణము జరిగింది. తుదకది తమిళప్రాంతంగా మార్చబడింది. [ఇంగుకుతోడు జనాభా లెక్కలలోనూడ తెలుగువారికి కొంత అన్యాయం జరిగింది.]

పైవివరించినరీతిగా సేలం జిల్లా లో దక్షిణమునుండి క్రమక్రమంగా తెలుగు ప్రాంతాన్ని ఆక్రమించుకుని కాదొడిగిన, తమిళ ప్రవాహము ఎంత ఉగ్రతరంగా వచ్చినను, హోసూరు తాలూకాను చేరజాలకపోయింది. [హోసూరు చాలమొత్తుకు నున్నయిన గా హో ఉ!] అద్భుతవశమున హోసూరు-వేపన పల్లి ప్రాంతంలో తెలుగుభాష, తెలుగు వ్యక్తిత్వం, దెబ్బతినక, చెక్కు చెదరక తన ప్రత్యేకతను పోగొట్టుకొనక పటిష్ఠంగా నిలుచగలిగింది.

తమిళ ప్రభావము ఎంత హెచ్చినను, తమిళులసంఖ్య ఎంత పెరిగినను తెలుగు వారికి అన్నివిధాల నిష్టమైనదే కాదు, కెబ్బ, తగిలినను, కృష్ణగిరి తాలూకాలో నేడటికి తెలుగువారు ఎక్కువగనుండు ఒకప్రాంతమున్నది. పెంగుసూరునుండి మద్రాసుకుపోవు ట్రంకురోడ్డు కృష్ణగిరి గ్రామమునుండా పోవుచు యీతాలూకాను రెండుగా విభజిస్తుంది. తూర్పుపాలి క్రింది భాగమునంతా తమిళమే. ఇక్కడ తెలుగు రెండవస్థానమును ఆక్రమిస్తుంది ట్రంకురోడ్డుకు పైభాగమున మరుగుకు కేశరపేళ్ళ కొలలుతా తెలుగు ప్రాంతమే. ఈ ప్రదేశము చిత్తూరు జిల్లాలో నిమ్మపుత్తూరు తాలూకాను మరియు 20 మైళ్ళ దూరము అనియున్నది. రెండు ప్రాంతాల భాగోళిక పరిస్థితులు, భాషా తత్కృత విధులుమూలు యింయమించు కొలభాగోళిక పరిస్థితులు, భాషా తత్కృత విధులుమూలు యింయమించు ఒకే విధంగా వుంది. ఈ కృష్ణగిరి తాలూకాలోని, యీ పై భాగము ఆర్థికంగా మరుగుంజ పేయబడినదే గా సహజ పరిస్థితుల దృష్ట్యా ఆంధ్ర రాష్ట్రానందే వాస్తవము. ఈ ఉత్తర భాగము పడమట చేరపల్లి పిర్కాను ఆనుకొని వుంది. కృష్ణగిరి తాలూకాలోని తెలుగు భాగమంటే యీ ప్రాంతమే, కాని చేరపల్లి కాదు.

కృష్ణగిరిలోని యీ తెలుగు భాగమంగు జనపద, గానుగ, గొల్ల, కట్టు, కాపు మొదలగు తెలుగు వారే. వీరు తెలుగుగడుగ్గాడుతారు, తెలుగు ఆచారాలనే పాటిస్తున్నారు. ఈ ప్రాంతమున గల గ్రామాల్లో దొంతోమంది తెలుగు వారికి అరవము రాదు, అర్థము గాదు. ఇప్పటికీ పెక్కు గ్రామాల్లో తెలుగులో వారికథలు, పురాణ కాలక్షేపాలు జరుగుతుంటే వుంది. ఇక్కడి గ్రామాల పేళ్ళన్నియు తెలుగే. కృష్ణగిరి తాలూకా పుత్తిర భాగమందు తెలుగే దొక్కువయని సేలం జిల్లా మాన్యులు కొందరు తెలుపుచున్నారు. గ్రద్దిలో మెల్ల అన్నట్లు తమిళమయమైన యీ పరిస్థితిలో తెలుగుకు ఒక విధంగా తెలుగు కొంత వరకు స్థానం కలిగి కళ్లిం ది. ఈ తాలూకా కొరకు ప్రభుత్వపనివ్యవహారములకు తమిళములోబాటు తెలుగుకూడ అంగీకరింపబడింది. తెలుగు తెలిసిన గుమాస్తా ఒకరు నియమింపబడినది. పాధారణంగా యిక్కడి పనుపన్ను దస్తావేజులన్నియు వేపపల్లి ప్రాంతమునుండియే వస్తూవున్నవి.

కృష్ణగిరి ఉత్తరభాగంలో ఆంధ్రరాష్ట్రాన్ని ఆనుకొనివున్న తెలుగు భాగము కొంత కలదని విరూపింపబడింది. కృష్ణగిరి తాలూకాలోని యీ భాగము తెలుగు ప్రాంతమైనప్పుడు దీనికి పనరుటుండు, హోసూరు తాలూకాలోని పనుభాగమైన, ఒక ప్రక్క చిత్తూరుజిల్లాను, మరి యొక ప్రక్క కోలారుజిల్లాను ఆనుకొని వుండి యుండేది. తెలుగు రాష్ట్రములందు చేరవలసినది. తీక్రంగా ప్రయత్నించుచు, కలుగాంచుచుండు ప్రజలగక్క పేపపల్లి ప్రాంతము ఏ విధంగా తమిళ ప్రాంతమగును?

హైకోర్టు శాఖల ఏర్పాటు కూడదు

న్యాయ విషయిక సంఘ సిఫార్సులు

న్యూఢిల్లీ, నవంబరు 26: హైకోర్టు అను శాఖలు వేరేచోట్ల ఏర్పాటుచేసే పద్ధతిలేదనీ న్యాయవిషయిక సంఘం సిఫార్సు చేసింది. ఈ సంఘ నివేదికను నేడు లోక్‌సభలో న్యాయ శాఖామంత్రి శ్రీ పి. వి. బిళ్ళాచార్ సమర్పించారు. హైకోర్టుశాఖలు ఏర్పాటు చేస్తే న్యాయపరిపాలన సవ్యంగా సాగదన్న అభిప్రాయాన్ని యీ సంఘం వెలుబుచ్చింది. శ్రీ యం. పి. పెరిల్వాడ్ యీ సంఘానికి అధ్యక్షులు.

ప్రస్తుతం దేశంలో యిలా శాఖలు ఏర్పాటయివున్న హైకోర్టులు బయవున్నాయి అవి పంజాబ్, రాజస్థాన్

'అరియలూరు ప్రమాదానికి అశ్రద్ధ కారణం గాదు'

అకస్మాత్తుగా జరిగిన ఘోర సంఘటన అని మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 25 : అరియలూరు రైలుప్రమాదం ఎవరి అశ్రద్ధవల్ల జరిగినదికాదని, అనుకోకుండా అకస్మాత్తుగా జరిగిన ఘోరసంఘటనఅని, రైల్వేమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, యివాళ లోక్‌సభలో చెప్పారు. ఈ సంఘటనపై, ఆయన ఒక ప్రకటనచేస్తూ, న్యాయ విచారణకు ఉత్తర్వు చేశామని, దేశంలో రైలువంతెనల తనిఖీకి రైల్వేబోర్డు పూనుకొంటుందని తెలియజేశారు.

శ్రీ శాస్త్రి ప్రకటనలో యిలా ఉన్నది.

"ఈ 23 ఉదయం దక్షిణ రైల్వేలో అరియలూరు వద్ద సంభవించిన ఘోర ప్రమాదానికి సభ్యులందరికీ తెల్లదిలి పోయిందీ కాదు తెలుసును.

"603 వ నెంబరు తూత్తుకుడి ఎక్స్‌ప్రెస్, యీ 22 వ తేదీ రాత్రి 9.50 గంటలకు మద్రాసులోని ఎగ్మూరు స్టేషన్ నుంచి బయలుదేరింది. ఈ రైలు డ్రైవర్ ఎంతో జాగ్రత్తగా ప్రయాణం చేయటం వల్ల అరియలూరుకు 1.24 నిముషాలు ఆలస్యంగా చేరుకున్నది. ఆ స్టేషనులో 3 నిముషాలు ఆగి, తిరిగి 21 గంటలకు యీ రైలు తూత్తుకుడికి బయలుదేరింది. 5.30 గంటలకు 252 వ నెంబరు పంతెనను భద్రంగా దాటింది. అయితే పది కుడివైపున ఉన్న స్టేషన్లు ప్రవాహం కోసి వెయటం వల్ల ఒకకంకర ఏర్పడి, యింజను, ఏడు పెట్టెలు వెంటనే అందులో బోల్తా కొట్టాయి. ఎనిమిదవ పెట్టె పట్టాలు తప్పింది. మిగతా బోగీలు పట్టాల మీదనే ఉండిపోయాయి.

"ఈ ప్రమాదం మూలంగా 144 మంది మరణించారని చెప్పటలసి వస్తున్నందుకు గుండె తరుక్కొని పోతున్నది. గాయాలు తగిలిన 117 మందిని తిరుచినాపల్లి ఆస్పత్రిలో చేర్చగా అందులో యిద్దరు మృతిచెందారు. వీరితో కలుపుకొనే మృతుల సంఖ్య 144 కు పెరిగింది. గాయపడ్డ వారిలో 38 మందికి చికిత్స చేసి పంపించేశారు.

"ప్రమాదం జరిగినప్పిమ్మట తిరుచినాపల్లి, చిల్లుపురం సేవ్‌నలుంచి మందులు మూటలతో స్పెషల్ రైళ్లు నడపించటం జరిగింది. తొలుగా అరియలూరులోని మజూరు ఒక అరడజను మంది వైద్యులు గాయపడ్డ వారికి ప్రథమ చికిత్స చేయటం ఆరంభించారు. గాయాలు తగిలిన వారిని తీసుకొని ఒక రైలు 10.30 గంటలకు బంధువుగా తిరిచినాపలికి బయలుదేరింది. అయితే దురదృష్టవశాత్తు, ముందున్న రైలుమార్గం ప్రవాహంలో మునిగిపోవటంవల్ల యీ రైలును పుల్లంబాడి స్టేషనులో నిలిపి వేయవలసి వచ్చింది.

"ఈ కారణంగా, క్షతగాత్రులను, అంబులెన్సు కార్లలోను, లారీలలోను తిరుచినాపలికి తరలించవలసి వచ్చింది.

"ఈ ప్రమాదానికి ముందు 252 వ పంతెనవద్ద, నీటిమట్టం. రైలు పట్టాలకు 9 అడుగుల లోతుకు పడగా మాత్రం వచ్చింది. అంతకుమించి ఆక్కడ నీటి మట్టం, ఎన్నడూ పైకివచ్చి ఉండలేదు. ఈ పంతెన నిర్మాణం జరిగిన 28 సంవత్సరాల కాలంలో యింతవరకు దీనికి గానీ, పంతెన పిల్లర్లలో గానీ ఎలాంటి మరమ్మతులు అవసరత గూడా కలగ లేదు. ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం, యీగండి అతిస్వల్ప వ్యవధిలో ఎర్పడి ఉండాలని భావిస్తున్నాం. ఎందుచేత నంటే, రాత్రి 12.00 గంటలవాటిన తిరవాత కాలువ స్థాయిగా మారి ప్రయాణం చేశాయి. అఖరు రైలు రాత్రి 12.09 గంటలకు యీ పంతెనను దాటింది. దీని విషయమై యింజను పనివారు ఎలాంటి ప్రతికూల సమాచారాన్ని కూడా తెలియజేసి ఉండలేదు.

వంతెన తనిఖీ చర్యలు జరుగుతూనే ఉన్నాయి

"అయితే ఈ వంతెనకు, యిరుప్రక్కల ఉన్న ప్రాంతాన్ని సక్రమంగా తనిఖీ చేయటం జరుగుతున్నదా? అని సందేహం ఉత్పన్నం కావచ్చును. ఈ తనిఖీ కార్యలు నిర్దిష్ట సమయాల్లో క్రమబద్ధంగా జరుగుతూనే వచ్చాయని మాకు అందిన వివేదికలవల్ల స్పష్టం అవుతున్నది. సహాయ ఇంజనీరు యీ పెల 9 వ తేదీన ట్రాలీపై యీ మార్గాన్ని పరిశీలించారు. తిరిగి 22వ తేదీన మరొక రైల్వే ఇన్‌స్పెక్టరు (పర్మనెంట్ వే) గూడా యీ మార్గాన్ని తనిఖీ చేయటం జరిగింది వర్షాకాలంలో ఏర్పడ్డ వంతెన పనులాలోగూడా ఎలాంటి అశ్రద్ధ జరిగి ఉండలేదు. ఆరోజు వంతెన పనివారుకు నియమితుడైన వ్యక్తి, ఆ రాత్రి వాలుగు పర్యాయాలు వంతెనను చూచివచ్చాడు. ఇతడు ఆఖరుసారి తెల్లవారుజామున వంతెనను పరిశీలించి నప్పుడు రైలుమార్గానికి యింకా ఒక్క అడుగు దిగువన నది ప్రవహిస్తున్నది. ఆ తిరవాత వెంటనే వరదమట్టం పైకి పోయి ఉండాలి.

జనరల్ మేనేజరు కట్టుదిట్టాలు చేశారు

"ఇక రక్షణ చర్యలను పరిశీలిద్దాం. దక్షిణ రైల్వేలో వరదలు, తీవ్రతిరవాంతరాలకు సంబంధించినంతవరకు ప్రస్తుతం అమలు జరిగిన కట్టుదిట్టాలను జనరల్ మేనేజరు తిరచుగా పరిశీలిస్తూనే ఉన్నారు. ఖర్చుకు లోపించకుండా అవసరమని తోచిన సమస్త రక్షణ బాధ్యతలను వీరు కొనసాగిస్తున్నారు. అనవాటుగా ఉన్న రైలు వంతెనలు, కరకట్టల పటిష్టత అదనంగా చాకీదార్లను నియమించటం జరిగింది. గస్తీ చర్యల తనిఖీకి ఇన్‌స్పెక్టర్లు, ఇంజనీర్లకు తగు ఉత్తరువులు వెళ్లాయి.

న్యాయవిచారణకు నిర్ణయం

"అన్ని ప్రమాదాలప్పుడు ఏర్పాటు చేసే మామూలు విచారణతో పాటు యీ సంఘటనలో ప్రత్యేకించి న్యాయవిచారణ జరిపించాలని నిర్ణయించుకున్నాం. దీన్ని కొనసాగించటానికి, కలకత్తా హైకోర్టు న్యాయమూర్తి శ్రీ హీరాలాల్ కుమార్ భారీ ఛిలించాయని నా విశ్వాసం. ఇలాంటి వ్యక్తిని కోల్పోవటం నిజంగా మన దురదృష్టం. వీరి కంటే ఉత్తమ కార్యదక్షుడు లభిస్తాడని నా కెంతో మాత్రం నమ్మకం లేదు. ఈయన యింతటి అత్యుత్కృష్ట కలకత్తా కావటంవల్ల తమ కార్యాలయంలో లోటు జరిగినట్లు భావించగలిగాను." అని ప్రధాన మంత్రి నెహ్రూ విన్న రైల్వే మంత్రి శ్రీ శాస్త్రి రాజీనామా విషయంలో సభలో వివరిస్తూ నిర్ఘంటి కోల్పోతున్నందుకు విచారం వెల్లడించారు.

(శ్రీ నెహ్రూ ప్రకటన చాలా సుదీర్ఘమైనదికనుక దాని సారాంశం మాత్రం ప్రచురించాము. మిగతా భాగాన్ని యిక్కడ పొందుపరుస్తున్నాం.—సం.)

మంత్రివర్గం బాధ్యత

"రైల్వేలలో ఎలాంటి ఒడుదుడుకులు సంభవించినప్పటికీ ప్రధానంగా బాధ్యత వహించవలసినది రైల్వే మంత్రివర్గం. అంతమాత్రంచేత యితర మంత్రులకు ఎలాంటి బాధ్యతలేదని కాదు. భారత ప్రభుత్వ మంత్రులందరు అత్యేక సంఘటనకు సమిష్టిగా బాధ్యులే.

"ప్రస్తుత భారత మంత్రివర్గంలో ప్రధాని పదవిని నిర్వర్తిస్తున్నందుకు నేను నిజంగా ధన్యుణ్ణి. వీరంతా కూడా దేశసేవలో అమోఘంగా త్యాగం చేసిన శీలవంతులు. అశేష బాధ్యతలను వీరు బహుకాలంగా నిర్వహిస్తున్న సమర్థులు.

"ఈ బాధ్యతా నిర్వహణలో వీరంతా నన్ను అనుసరిస్తున్నారు. తోటి మంత్రులు అంతా జాతీ పశాకరిస్తూ కలసి మెలసి కృషి చేస్తున్నందుకు వారికి నేను కృతజ్ఞుడ్ని. మనలో అప్పుడప్పుడు అభిప్రాయ భేదాలు ఉత్పన్నం కావచ్చును. కాని కలిసి కట్టుగా పని చేయాలనే ఉద్దేశం మా అందరిలో ప్రతిఫలిస్తూ వచ్చింది. మా కృషి విజయవంతం అయిందీ లేనిదీ నిర్ణయించవలసినది మనం కాదు. అది యితరులపని. అయితే ఒకటిమాత్రం నేను నిశ్చయంగా చెప్పగలను. మేం అప్పుడప్పుడు తిప్పలుపడ్డుకులు వేస్తున్నప్పటికీ, ప్రజలకు సేవచేయటంలో మా కీర్తి కొలది ప్రయత్నించేమనని వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను."

ప్రతిపక్షాలకు వాక్‌స్తంభన

శాస్త్రి రాజీనామాపై రాజకీయవర్గాల అభిప్రాయం

(ఆంధ్రపత్రిక విలేకరి)

ఢిల్లీ, నవంబర్ 26 : కేంద్ర మంత్రివర్గంనుంచి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి రాజీనామా సమర్పించటంవల్ల ప్రతిపక్షాలు మూగపోయాయనీ, యింతి ధీరోదాత్తం వ్యవహరించటంలో వీరికి నిజ సాటి అనీ, పదవీ వ్యామోహం వీరికి అణుమాత్రంకూడా లేదనీ, పై పెద్ద శ్రీ నెహ్రూ చెప్పినట్లు వీరు పక్కా రాజ్యాంగ పటిష్టనీయుడ్కడ రాజకీయవర్గాలు భావిస్తున్నారు, టోటి మంత్రులకు శ్రీ శాస్త్రి ఒక చక్కన్నత అదర్శాన్ని నెలకొల్పారనీ కూడా వీరు అంటున్నారు.

అత్యంత దారుణమైన రైలు ప్రమాదాలలో ప్రస్తుతి అరియలూరు సంఘటన మూడవది. దీని పైదేశంలో తీవ్రపరిణామాలు ఉత్పన్నం కావచ్చునని అభిజ్ఞులు చెప్పున్నారు.

రైల్వే వ్యవస్థ అస్వస్థంగా వున్నదన్న శ్రీ ఫిరోజ్ గాంధి విమర్శ ఇప్పుడు యదార్థం అయిందని కూడా వీరు అన్నారు.

రైల్వే ఉద్యోగులు అంతకంటె ప్రధానంగా రైల్వే పనివారుల ఫెడరేషన్ కార్యశక్తిని యీ ప్రమాదం నిక్కచ్చిగా బయట పెడుతుందని వారి భావం.

రైల్వే పనివారల జీతాలను 25 శాతం పెంచాలని జాతీయ ఫెడరేషన్ కాంగ్రెసు కోరింది. రైల్వే పనివారలకు పనికొల్పుచున్నకొద్దీ ఈ సంస్థ రైలు ప్రమాదాల బాధ్యతను గూడా స్వీకరించాలని కొందరు అభిప్రాయపడుతున్నారు. వీరి కారణంగా శ్రీ శాస్త్రి రాజీనామా చేయవలసి వస్తున్నదని యీవర్గాల అభిప్రాయం.

'శాస్త్రి రాజీనామాను ఆమోదించవద్దు'

30 మంది పార్లమెంటు సభ్యుల విజ్ఞప్తి

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి రాజీనామాను ఆమోదించవద్దని కోరుతూ పార్లమెంటులోని 30 మంది కాంగ్రెస్ సభ్యులు శ్రీ నెహ్రూకు ఒక మహజరును సమర్పించారు. వీరి రాజీనామాను రాష్ట్రపతికి సిఫార్సు చేస్తానన్న తమ నిర్ణయాన్ని ప్రధాని మార్చుకోవాలని వీరు యిందులో పేర్కొన్నారు.

రైల్వే శాఖ పొంకరకమైనదనీ, కాబట్టి యీ ప్రమాదానికి రైల్వే మండలి బాధ్యత వహించవలసి ఉన్నదనీ చెప్తూ, రాజీనామా సమర్పించటంలో శ్రీ శాస్త్రి మిక్కిలి ఉదాత్తంగా వ్యవహరించారని వీరు తమ విజ్ఞప్తిలో తెలియజేశారు.

మహజరుమీద సంతకాలు చేసిన వారిలో శ్రీయుతులు కె. పి. త్రిపాఠీ, యస్. కర్మ, సి. యస్. మాళవియా, రఘువీర్ దయాళ్ మిశ్రా, యస్. ఎన్. ఫతేదార్, చౌదరీ మహమ్మద్ షఫీ, సి. ఆర్. బసప్ప, శ్రీమతి సుభద్రా జోషీ ఉన్నారు.

సూయజ్ ఖర్చు బ్రిటన్ భరించాలి

(1వ పేజీ 7వ కాలం తరువాయి)

విషయాన్ని - బ్రిటన్ ఫ్రాన్సులు భద్రతామండలికి నివేదించి, పోరాటాన్ని విరమించి ఉండవలసిందన్నారు.

"తమ సైనికబలాల్ - నల బలహీనమైన ఈజిప్టుదేశం మూలాన్ కాలువ విషయంలో సంప్రదింపులకు దిగుతుందనే నమ్మకంతో బ్రిటన్ ఫ్రాన్సులు సైనికదర్యను ప్రారంభించాయి. ఈ దెబ్బరింపులల్లో తమ కనుకూలంగా పరిస్థితి మార్పు చెందుతుందని వీరు భావించారు. బ్రిటిష్ విదేశాంగమంత్రి లాయిడ్ చెప్పిన విషయాలను విస్మరించకూడదు. శాంతి సాధనకు వీరిదర్యా అవసరమైనదట. మహాయుద్ధం వచ్చే ప్రమాదం వీరి దర్యవల్ల అణగారిపోయిందట. ఉభయపక్షాలకూ వీరి దర్య రక్షణ కవచమట. శాంతి సాధనలో సమితిని మించి బ్రిటన్ వ్యవహరించిందట. ఇదీ లాయిడ్ చెప్పింది. ఉభయులకూ రక్షణే అయితే, ఒకరికి స్థానం లేకుండా ఉండే ఒక విచిత్రమైన రక్షణ కవచమై ఉండాలి. ప్రపంచాన్ని ఉద్ధరించడానికి ధగధగలాడుతూ వీరిని ఆదేశించి బిట్టలు బ్రిటన్ ఫ్రాన్సులు ప్రవర్తిస్తున్నాయి వీరి దర్యను సమర్థించుకొనవలసిన అవకాశంఎక్కడా లేదు ఇక ప్రపంచ రక్షణను పరించి మాట్లాడడానికి వీరికి హక్కు లేదు"

బ్రిటన్ ఫ్రాన్సుల తాహతు ఏమిటి?

"సమితిదళం సమర్థంగా పనిచేస్తోందని తమకు నమ్మకం కుదరగానే తమ సైన్యాలను ఉపసంహరిస్తామని బ్రిటన్ ఫ్రాన్సులు అంటున్నాయి ఇలా చెప్పడం సమితి అధికారాలను త్రోసి రాజనడమే. సమితిదళం సమర్థంగా ఉందో, లేదో నిర్ణయించడానికి ఈ దేశాల తాహతు ఏమిటి? ఈ విషయంలో మనకు మించిన అధికారం ఏమీ ఈ దేశాలకు లేదు. ఇలాంటి నిర్ణయాలుచేసే హక్కు ఉందని మనం ఎప్పుడూ వాదించలేదు. సైన్యం సమర్థం ఔనో, కాదో మాకు కోరలేసింది జనరల్ బర్న్స్, సమితి కార్యదర్శి హామర్ షెల్డ్. అంతేకాని వీటి సమర్థతను తెలుసుకున్నామ్ అని నిర్ణయించే హక్కు బ్రిటన్ ఫ్రాన్సులకు లేదు.

దురాక్రమణను సమర్థించే గత పట్టుకూడదు

"తమ సైన్యాల కార్యక్రమాలను సమితి సైన్యం కొనసాగిస్తుందనిలాయిడ్ అంటున్నారు అంతర్జాతీయ చట్టాలకి భారతదేశం కొన్ని మరతులు పెట్టి తన సైన్యాలను పంపింది. ఈ సైన్యం తాత్కాలికమనీ, ఈజిప్టు అభిమతానికి లోబడి వైదొలగాలనీ, దురాక్రమణ సైన్యాల కార్యక్రమాన్ని కొనసాగించడానికి వీలులేదనీ భారత ప్రభుత్వం స్పష్టంగా సేసింది. ఈ సైన్యం ఈజిప్టు సార్వభౌమాధిపత్యానికి భంగం వచ్చే ఎలాంటిపనీ చేయడానికి వీలు లేదు. ఇది శాంతిసైన్యమే కాని, పోరాటం జరిపే సైన్యం కాదు. అందువల్ల గురాక్రమణ సైన్యాల స్థానాన్ని ఈసైన్యం ఆక్రమించకూడదు, తిరిగి తిరిగి దురాక్రమణను సమర్థించే గత పనులకి పట్టనే విశ్వసిస్తున్నాను."

బ్రిటన్‌పై భారతదేశానికి ఏహ్య భావంలేదు

"బ్రిటిష్ ప్రజలతోను, ప్రభుత్వంతోను భారత దేశానికి సుహృద్భావం ఉంది ఈజిప్టులో ఈ దురదృష్ట సమస్యకు సంబంధించి దానికి వ్యతిరేకంగా ఉంది. ఈ విషయంలో బ్రిటన్‌తో భారతదేశం ఎన్నటికీ విరోధం కాదు. బదులు ఆ దేశంతో మా సంబంధాలు ఎప్పుడు చెడిపోలేదు. భారతదేశం బ్రిటన్‌తో ఎప్పుడూ స్నేహంగానే ఉంటుంది. కొద్ది వారాలక్రితం చేసిన తప్పును దిద్దుకుంటూనే మేం ఆశిస్తున్నాం. ఈ విషయం స్పష్టంచేయమని భారత ప్రభుత్వం ఆదేశించింది. ఎందుచేత నంటే బ్రిటన్‌పై మా విమర్శ కాస్త ఘాటుగా ఉంది. కాని విషయం ఏమంటే బ్రిటన్‌పై ఏహ్యభావంతో ఈ విమర్శ చేయడంలేదు ఆ దేశ ప్రతిష్ఠను గంగపాలు చేయాలనికూడా మా ఉద్దేశంకాదు. ఉన్న పరిస్థితిని యదార్థంగా చిత్రించాం. అంతే."

"ఫ్రాన్సు, ఇజ్రాయిల్ దేశాలతో కూడా మాకు సుహృద్భావ సంబంధాలు ఉన్నాయి."

"అంతర్జాతీయ సదస్సు ఏర్పాటు చేయాలని మొదట బ్రిటన్ ప్రధాని తహతహ చెప్పాడన్నది నిజంకాదు. భారత దేశానికి సంబంధించినంతవరకూ, ఈ అభిప్రాయాన్ని కెనడా విదేశాంగ మంత్రి లెస్టర్ పియర్సన్ మొదట తెలిపారు."

విశ్వాసంకాదు; పశ్చాత్తాపం

"సైన్యాల ఉపసంహరణను గురించి యుద్ధ విరమణను గురించి మాట్లాడుతూ సమితిపట్ల బ్రిటనుకు ఎంతో "విశ్వాసం" ఉందని లాయిడ్ అన్నారు. నా ఉద్దేశం ఏమంటే అది విశ్వాసమూ కాదు, ఏమీ కాదు; పశ్చాత్తాపం మాత్రమే"

ఫ్రాన్సు వద్ద ఆయుధాలను భారతదేశమూ కొంది

"ఫ్రెంచి విదేశాంగమంత్రి శ్రీ పినో మాట్లాడుతూ ఈజిప్టులో అనేక రష్యన్ ఆయుధాలు దొరికాయన్నారు. రష్యా వద్ద ఈజిప్టు ఆయుధాలుంన్నవి విషయం అందరికీ తెలుసు. ఒక దేశం వద్ద మనం ఆయుధాలు కొంటే ఆ దేశంతో కలిసి మనం దురాక్రమణకు దిగినట్లేనా? ఇలాగే చెప్పవలసి వస్తే, ఫ్రాన్సువద్ద ఆయుధాలను భారతదేశంకూడా కొంది బదే, ఫ్రాన్సుతో కలిసి భారతదేశంకూడా దురాక్రమణకు దిగినట్లేనా?"

ఇజ్రాయిల్ సైన్యాలు వైదొలగలేదు

ఇజ్రాయిల్ విషయమై శ్రీ మీనన్ ఇలా అన్నారు : "యుద్ధవిరమణ పరిహద్దులలోనికి ఇజ్రాయిల్ సైన్యాలు వైదొలగినట్లు సమాచారం ఏమీ అందలేదు. తమ సైన్యాలు పూర్వపు స్థానానికి వెళ్లిపోయాయని ఇజ్రాయిల్ ప్రతినిధి అన్నాడు. కాని పరిహద్దులలోనికి ఈ సైన్యాలు వైదొలగినవాడు ఎక్కడా లేదు."

వేలాది మరణించినా 'పోలీసు చర్య' యేనా!

"ఈజిప్టుపై బ్రిటన్ యుద్ధానికి దిగలేదనీ, పోలీసు దర్యమాత్రం జరిపారనీ బ్రిటిషు ప్రభుత్వం ప్రకటిస్తోంది. వేలాది ప్రజలు చనిపోతూంటే, ఈ పదాలలోని తేడా ఏమిటో తెలియదు. ఏంజరిగినా, జరిగినా వేలాది ప్రజల మరణించడం మాత్రం యదార్థం. అనూయక ప్రజల మీద బాంబులు వేయడం, గృహాలను పదిలిపామ్మని ఉత్తర్వు చేయడం మొదలైన పనులు అమానవకృత్యాలు కాక మరేమిటో అర్థంకాదు"

బ్రిటన్, ఫ్రాన్సులు ఏ పేరో కబుర్లు చెప్పుతూ, సమితి తీర్మానాలను ఉల్లంఘిస్తున్నాయి

ఈజిప్టు తరఫున సమితి నిర్వహిస్తోంది

"కాలువ మరమ్మతులకు సంబంధించిన పనిని ఆలస్యంచేయాలని భారతదేశ అభిమతంకాదు. కాని ఒక్క విషయంమాత్రం గుర్తుంచుకోవాలి ప్రస్తుతం ఈజిప్టుప్రభుత్వం తిరిగిన సమితి కార్యనిర్వహణ జరుగుతోంది. ఈబాగుచేయడం అన్నది శీఘ్రంగా జరగాలి దీనికయ్యేఖర్చు విషయాలను సమితిచర్చించాలి ఈవిషయంలో సమితినిర్ణయాన్ని భారతదేశం అంగీకరిస్తుంది. కాని ఈకార్యక్రమనిర్వహణపై జాగ్రత్తఅయిన అజమాయిషీ ఉండాలి ఈ ఖర్చులను ఎవరు చెలిస్తారో కూడా పరిశీలించాలి. కాని ఈ మరమ్మతు ఖర్చులను సమితి భరిస్తే, దురాక్రమణ పట్ల ఉదాసీనత వహించినట్లే. కాలువ ప్రాంతంలోని బ్రిటన్, ఫ్రాన్సు సైన్యాలు మరమ్మతుల కార్యక్రమంలో సహాయపడాలి. బదే ఈ సైన్యాలు ఉండడానికి ఈజిప్టు అంగీకరిస్తుందని అనుకోను. కాని ఈజిప్టు అంగీకరిస్తే, భారతదేశానికి అటంకం ఏమీలేదు. ఈ కాలువ మరమ్మతు ఖర్చులను బ్రిటన్ ఫ్రాన్సులు పరిహారరూపంగా అంగీకరిస్తేప్పు, అదేలా సైన్యాలు మరమ్మతులలో తోడ్పడం చేసినట్లేనని ఈజిప్టు ప్రజలు అంగీకరించడం చాలా కష్టం."

ఉంటే చంపుతారని దేశాంతరం పంపాం

నాజ్ ప్రవాసంపై హంగరీ ప్రధాని ప్రకటన

వియన్నా, నవంబరు 26: "దేశంలో ఉంటే చిప్పక వ్యతిరేకులు నాజ్ ప్రభుత్వంలో పని చేసిన ఒకరిద్దరిని చంపివుండేవాళ్లు. అందుకే నాజ్ ప్రభుత్వులు కొంతకాలం దేశంనిండిచి, వదిలే బాగుంటుందని, కమ్యూనిస్టు పార్టీ, ప్రభుత్వము నిర్ణయించుకొన్నాయి" అని హంగరీ ప్రధాని శ్రీ కాదార్ చెప్పారు.

శ్రీ నాజ్ రుమేనియాలో స్థిరపడిపోయిన నాజ్ ప్రభుత్వులు, తుర్కీ దేశంలో నివచ్చేవాళ్లను విచారించడం అని ఇదివరకే ఇచ్చినమాట నిలబెట్టుకొంటామని శ్రీ కాదార్ అన్నారు.

అంతర్ విశ్వవిద్యాలయ బాస్కెట్ బాల్

తిరుపతి, నవంబరు 27: అంతర్ విశ్వవిద్యాలయ బాస్కెట్ బాల్ టూర్నమెంటులో పూనా ఇవాళ 42 86 పాయింట్లతో ఆంధ్రను ఓడించింది.

మరొకపోటీలో మైసూరు విశ్వవిద్యాలయం 50 47 తో మద్రాసుపై గెలవాలనుకుంది గత సంవత్సరం చాంపియన్‌షిప్ గడించుకున్న మద్రాసు ఈ పోటీలో మాట దక్కించుకోలేకపోవడానికి గట్టిగా కృషిచేసినవారలనిరాలేదు.

(స్వ వి.)

హైదరాబాదు ఉస్మాన్‌గంజ్‌లో ధరలు

హైదరాబాదు, నవంబరు 27 :

	రు.	రు.
పప్పు బియ్యం	64	74
దొడ్డు బియ్యం	49	58½
పాత అక్కులు	54	64
19 నెంబరు బియ్యం	54½	61½
తెల్లజొన్నలు	50	55
మూడిడి జొన్నలు	46	47
ఎర్ర జొన్నలు	39	41
పచ్చజొన్నలు	38½	42½
పసుపు	65	70
ఎర్రకందులు	42½	43½
పెసలు	38	49
మినుములు	56½	57½
అలసందలు	42	43
శెనగలు	38½	47
మిరపఒరుసు	120	250
చింతపండు	45	65
పాత చింతపండు	28	38
ఉలిగడ్డ	9	28
గోధుమలు	55	65
ఎర్రగోధుమలు	50	52
నువ్వులు	—	—
పత్తిగింజలు	29	31
తెల్లకందిపప్పు	—	—
చిన్న కందిపప్పు	57	58
మినప్పప్పు	77	80
పెసరపప్పు	68	70
పెసగపప్పు	50	60
నీరిపెసరపప్పు	78	79
ధనియాలు	64	67½
వెల్లిగడ్డ	8½	9
కుసుమలు	41	45½
పటుకునూనె	16½	—
పెద్దకందిపప్పు	—	—
లంకపప్పు	47	48
పజ్జలు	42	45
కత్తెర బియ్యం	52½	55
శనగలు	—	—

కొత్త తీర్మానాలు ప్రతిపాదించవచ్చు

ఒకకోటి జాబ్లతో ప్రత్యేకవిధిని ఏర్పాటు చేయాలన్న తీర్మానంపై ఓటింగుజరిగే సమయంలో, ఈజిప్టుకు కలిగిన పక్షానికి బ్రిటన్, ఫ్రాన్సు, ఇజ్రాయిల్‌లు పరిహారం ఇవ్వాలన్న సూచన వ్యాపించింది.

ఈ సూచనకు భారత, రష్యా, ఈజిప్టు ఇతర ఆసియా, ఆఫ్రికా రాజ్యాలు అనుకూలంగా ఉన్నాయి దీనికి సంబంధించిన తీర్మానాన్ని ఎవరు ప్రతిపాదిస్తారో ఇంకా తెలియదు.

పశ్చిమాసియా పరిస్థితిపై లేపుకూడా చర్చ జరుగుతుంది. ఈ పరిహారం ఇవ్వాలని శ్రీ కృష్ణమేనన్ సూచిస్తూ పశ్చిమాసియా పరిస్థితిపై లేపు కూడా చర్చ జరుగుతుందనీ, ఇంకా ఎవరైనా తీర్మానాలు ప్రతిపాదిస్తే ప్రతిపాదించవచ్చుననీ ప్రకటించారు.

బ్రిటన్ ఫ్రాన్సులు బరిస్తానన్నాయట

కాలువను తమ ఖర్చులతో బాగు చేయడానికి బ్రిటన్, ఫ్రాన్సు ప్రభుత్వాలు అంగీకరించాయనీ, ఇందుకు కాలువను కోట్ల డాలర్లు ఖర్చు కాగలదని అందదనా వేళారనీ దక్షిణాఫ్రికా విదేశాంగ మంత్రి అన్నారు.

ఈజిప్టు నష్టవివరాలపై మీనన్ ప్రకటన

ఈజిప్టుకు కలిగిన నష్ట వివరాలను పరిశీలించేందుకు విదేశీ సైన్యాల ఆక్రమణలో ఉన్న ప్రాంతాలకు అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధులను పంపాలని, ఈ విషయమై చర్చ ముగిసే సమయంలో తిరిగి మాట్లాడుతానని శ్రీ మీనన్ హెచ్చరించారు.

మద్రాసు - కార్పొరేషన్

ఎన్నికల జాబితాలు - ప్రకటన

నోటీసు

మద్రాసు సిటీ మునిసిపల్ ఆక్టు 1919, లోని సెక్షన్ 48, సబ్ సెక్షన్ 5, క్రింద ప్రజల రుసుక నిమిత్తమై ప్రకటించుచున్నాము,—ప్రజాప్రాతినిధ్య చట్టము 1950, క్రిందను, ఆ చట్ట ప్రకారము నిర్మించిన రూల్సు ప్రకారము మద్రాసు సిటీలోని 50 ప్రాంతీయ డివిజనుల నుండి మద్రాసు కార్పొరేషన్ విధాన సభ్యులను ఎన్నుకొనుటకు ఎన్నికల జాబితాల భాగములు ప్రస్తుతము విడుదలచేయబడినవి. ఈ జాబితాలు ప్రజలు చూచుకొనుటకై వీలుగా 30-11-56 తేదీ నుండి 15 దినములవరకు ప్రసుమైన చోటులో రిప్పన్ బిల్డింగ్స్ వద్దను, మరియు ఆయా డివిజనుల జాబితాలు ఆయా కార్పొరేషన్ డివిజన్ యొక్క రెవిన్యూ డిపార్టుమెంటు ఆఫీసులవద్దను, మరియు ఆయా డివిజనుకు ఎదురుగా నమూదు చేసిన అడ్రసువద్దను అభించును.

రిప్పన్ బిల్డింగ్స్
మద్రాసు; 24-11-56

డి. బాలసుందరం,
కమిషనరు.

డివిజనుల పేర్లకు ఓటర్ల జాబితాలను ప్రకటించు స్థలములు.

డివిజన్ నెం.	పేరు.	ప్రకటించు స్థలము.
1.	కొత్తపేట	కార్పొరేషను బాలుర పాఠశాల, 277, తిరువత్తియూర్ హైరోడ్డు.
2.	రాయపురం	కార్పొరేషను బాలుర పాఠశాల, 81, అరథూన్‌రోడ్డు.
3.	సింగారతోట్టం	కార్పొరేషను బాలుర పాఠశాల, 98, సూర్యనారాయణచెట్టి వీధి.
4.	పంతులరాయన్ పేట	కార్పొరేషను బాలుర పాఠశాల, 84, ఎస్. ఆర్. కోవిలవీధి.
5.	కొరుక్కుపేట	కార్పొరేషను బాలుర పాఠశాల, 18, బుద్ధిచెట్టి వీధి.
6.	వ్యాసర్పాడి	కార్పొరేషను బాలుర పాఠశాల, 8, మూర్తిలింగఅయ్యర్ వీధి.
7.	జేనిస్ బ్రిడ్జి	కార్పొరేషను బాలుర పాఠశాల (ఫ్లాన్సీనగర్) కార్పొరేషన్‌రోడ్డు.
8.	పెద్దనాయకన్ పేట	కార్పొరేషను బాలుర పాఠశాల, 100, అమ్మన్‌కోవిలవీధి.
9	పెదనల్లు (ఏడుబావులు	కార్పొరేషను బాలుర పాఠశాల, 49/50, పెదనల్లు వీధి.
10.	అమ్మన్‌కోవిల్	కార్పొరేషను బాలుర పాఠశాల, ఆశీర్వాదపురం.
11.	ముత్యాలపేట	కార్పొరేషను బాలుర పాఠశాల 37, పూలైబజార్ కోవిలవీధి.
12.	పోర్బర్	కార్పొరేషను బాలుర పాఠశాల, 326/147 అంగప్పనాయకన్ వీధి.
13.	కళాశేశ్వరర్	కార్పొరేషను బాలుర పాఠశాల, 20, శెంబుదాసువీధి.
14.	కొత్వాల్ బజార్	కార్పొరేషను బాలుర పాఠశాల, 18, వేడిక్ వన్ వీధి.
15	పూవులాయపేట	కార్పొరేషను బాలికల పాఠశాల, 79/80 జాటుపిల్లయార్ కోవిల్ వీధి.
16.	ప్రెసిడెన్సీ కేసిన్	కార్పొరేషను బాలుర పాఠశాల, 90, అమ్మాపిళ్లై వీధి.
17.	చూలై	కార్పొరేషను బాలుర పాఠశాల, 107, అంగఅమ్మన్‌కోవిల్ వీధి.
18.	పులియాంతోపు	కార్పొరేషను ముస్లిం బాలుర పాఠశాల, 41 ముత్యార్ స్వామికోవిల్ వీధి
19	పెరంబూరు బారక్సు	కార్పొరేషను బాలుర పాఠశాల, 4, స్టాన్లీజన్సురోడ్డు.
20.	పెంబియం	డివిజనల్ ఆఫీసు, 22/28, పేపరుమిల్లు రోడ్డు.
21.	అయనావరం	కార్పొరేషను రీజింగ్ యూస్, 126-B, కొన్నూరు హైరోడ్డు.
22.	విల్లివాక్	కార్పొరేషను బాలుర పాఠశాల, 7 విల్లివాక్ గార్డెన్ రోడ్డు,
23.	పరకుబారం	కార్పొరేషను బాలుర పాఠశాల, 13-15, సుందరంపిళ్లై వీధి.
24	కొడపేట	కార్పొరేషను బాలుర పాఠశాల, 26, చెల్లప్ప మొదలి వీధి.
25.	పేరేరి	కార్పొరేషను బాలుర పాఠశాల 39-A, గంగాధరేశ్వరర్ కోవిల వీధి.
26



షూద్ నగరంలోని గ్రామీణ పుటీర పరిశ్రమల కేంద్రంలో కంబళ్ళను చూస్తున్న శ్రీ త్రివేదీ.



షూద్ నగరంలోని లింగారెడ్డిగూడెంలో గ్రామస్థులతో గవర్నరు శ్రీ త్రివేదీ ప్రసంగిస్తున్నారు.

మద్రాసు గవర్నరు శ్రీ శ్రీ ప్రకాశ్ బొంబాయి గవర్నరుగా వెళ్ళినున్నారు. వారికి పౌరుల తరఫున జరిగిన వీడ్కోలు సమావేశంలో రాజాజీ, ముఖ్యమంత్రి శ్రీ కామరాజనాడార్, మేయర్ రామనాథయ్యర్, శ్రీ టి. టి. కృష్ణమాచారి పాల్గొన్నారు.

ఆంధ్ర పరిశ్రమశాఖ డైరెక్టరు శ్రీ కె. బి. విద్యాసాగర్ గతవారం విజయవాడలో రాష్ట్ర స్థాయి పరిశ్రమల సంఘంలో ప్రసంగించారు. (సి సి బ్రూ డి యో)



భీమవరంలో కళాశాల ఆంధ్ర భాషా పరిషత్తువారు ప్రదర్శించిన నాటి కలలో ఉత్తరు నటులుగా ఎన్నికైనవారు. మధ్యన ఉపశ్రీ.

ఆముక్తమాల్యద చిన్న విష్ణుపురాణం

అపూర్వ పదజాల ప్రయోగం

కర్నూలు, నవంబరు 25: "ఆముక్తమాల్యద" ను చిన్న విష్ణుపురాణమన వచ్చును. ప్రబంధాలకు పురాణాలకు తేడావుంది. పురాణాలలో కవి వృష్టి నీతి ధర్మముపై ఎక్కువగా వుంటుంది. నీతిధర్మ ప్రబోధానికి ప్రాధాన్యము ఎక్కువ కనిపిస్తుంది. పురాణాలలో కథావస్తువుయందు వైవిధ్యత కనబడదు. ప్రబంధాలలో నాయికా నాయకుల కథ మాత్రము ప్రధానముగ వుంటుంది. కాని "ఆముక్తమాల్యద" లోమాత్రమే ఆ వైవిధ్యత కనబడదు" అని శ్రీ దివాకర్ల వెంకటావధాని అన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయాంధ్రాచార్యులు శ్రీ అవధాని నిన్న హైయాంత్రం ఉస్మానియా కళాశాల ఆవరణలో "ఆముక్తమాల్యద"పై ప్రసంగిస్తూ పాఠ్యాంశము చేశారు. తెలుగు భాషా సమితివారు అవధాని గారిచే మూడు ఉపన్యాసములు చేయిస్తున్నారు. సమావేశకర్త శ్రీ యం. వి. సూర్యనారాయణమూర్తిగారు ప్రస్తావన చేశారు. ప్రధాన శ్రీ యం. డి. వెంకటసుబ్బయ్య అధ్యక్షత వహించారు.

నేటి ఉపన్యాసములో "ఆముక్తమాల్యద కర్తృత్వ విమర్శ చేస్తూ శ్రీ వెంకటావధాని ఇంకా ఇల్లా అన్నారు:—"ఆముక్తమాల్యద" ఆంధ్ర గ్రంథములలో కల్లా అతి ప్రాచీనమైనది. దానిని పామరులు, పామరజనులు మాట అల్లా వుంచి, పండితులుకూడ అర్థము చేసుకోవటం కష్టము అంటారు. అంత ప్రచండమైన పండితుడను కాకపోయినా మాసమితి యాజమాన్యము సంఘమువారు, శ్రీ సూర్యనారాయణమూర్తిగారు నాయందు వాత్సల్యము కొద్దీ ఆహ్వానించారు. అందుకు కృతజ్ఞుడను. మనము చిన్నతరగతులలో చరిత్ర చదివేటప్పుడు శ్రీ కృష్ణదేవరాయలు గురించి చదువుతాము. వారి దండయాత్రలు గురించి, వారి రాజ్యపరిపాలన గురించి, కళాసాహిత్యపోషణ గురించి చదువుతూ వుంటాము. కాని అక్కడ చరిత్రకు వున్నంత ప్రాధాన్యము సాహిత్యానికి వుండదు. అష్టదిగ్గజాలను నియమించి కావ్యాలను వ్రాయించటమేగాక రాయలవారు స్వయముగా కావ్యాలను, ఆముక్తమాల్యదను వ్రాశారని వింటాము. ఈ ప్రబంధము వ్యాఖ్యానములేకుండా అర్థముకావడము కష్టము. అటువంటి దానిని రాయలు ఏ పరిస్థితులలో వ్రాశాడో చూద్దాం. కళింగ దండయాత్ర అయిన తరువాత రాయలు శ్రీకాకుళములోని ఆంధ్ర విష్ణువును చూచితిరువాత స్వప్నములో కనబడి తెలుగులో గోదాదేవి శ్రీ రంగేశ్వరుల ప్రణయ గాథను ప్రబంధముగా రచించి తనను ఆనందింపజేయమని కోరినట్లు అంతటరాయలు ఆముక్తమాల్యదను రచించినట్లు చెప్పారు. తెలుగు వల్లభుడనని, భాషలలోకెల్ల తెలుగు లెస్సయని చెప్పుకున్నంగున తెలుగులో వ్రాయవలసినదని, పురుషుని చేగులతో మూలగ్రహించిన మధ్యమ మూపుటకు ప్రియురాలు ధరించి ఇచ్చిన మూలను గురించి వ్రాయమని ఆంధ్ర విష్ణువు కోరినాడని అంటారు. ఈ ప్రోత్సాహముతో కృష్ణదేవరాయలు ఆముక్తమాల్యదను వ్రాయటం ప్రారంభించాడు. ఇంత ఉత్కృష్టమైన గ్రంథమును రాయలు వ్రాసి వుండడనే వాదము ఒకటి వుంది. రాయలు వ్రాశాడని నిరూపించుటకు తార్కాణములు కూడ కనిపిస్తవి అల్లసాని పెద్దన్న, భట్టుమూర్తి ప్రబంధములు వ్రాయమనడా కాదు మనుచరిత్రను, వసుచరిత్ర వ్రాసి తీసుకొనివచ్చినట్లు, మను చరిత్ర లేక పాఠములలో పడిపందువ అల్లసాని పెద్దన్న యే మరల ఆముక్తమాల్యదను రచించినట్లు కాని ఈ వాదము నిశ్చయనీయముగా చెప్పారు. కనిపించదు. చారిత్రకముగా చిన్నాభట్టుమూర్తి కృష్ణదేవరాయలు కొలువులో లేదని అనిపిస్తుంది. పెద్దన్న ఆముక్తమాల్యదను రచించినట్లు అది చాల ప్రౌఢముగ వున్నదని అన్నవీరాటన మనుచరిత్రను వ్రాశాడని మరొకవాదము. మను చరిత్ర ఆముక్తమాల్యదలలోని రాయలు వంశ వర్ణన ఒకటి గా ఉందని అందువలన పెద్దన్న వ్రాశారని రాయలు పేరు పెట్టారని అంటారు. ఆముక్తమాల్యదలో వ్యాకరణ స్థాలీత్యాలు కనిపిస్తాయి. బుద్ధిపూర్వకముగ పెద్దన్న తప్పులు వ్రాశాడని వారి వాదము. మనది జీవభాష. నన్నయ నాటి భాషా సంప్రదాయములు తిక్కన నాటికి లేవు రాయలు అపూర్వమైన ప్రయోగాలు వాడి వుంటే వుండవచ్చును అలసాని పెద్దన్న వ్రాశాడనటానికి మాత్రం ఆధారము కనబడదు. అదిగాక కృష్ణదేవరాయలే వ్రాశాడనటానికి బుజువులు కనిపిస్తున్నాయి ముక్కు తిమ్మన్న రాయలను "కవితా ప్రావీణ్య ప్రణీత" అని సంభోధించాడు. ఆయన రాయలు కవిగాకపోతే అపహాస్యమునకు అల్లా అని వుండెడుగదా. అందువలన రాయలకు కవిత్వము తెలిసి వుండాలి. గ్రంథములోని కొన్ని వర్ణనలనుచూస్తే అనుభవించినవారు వ్రాసినట్లుగ వున్నాయి అనుభవించి వ్రాసినదానికి అశానుభవముతో వ్రాసినదానికి తేడా వుంటుంది కవి యొక్క శైలిస్వభావ సిద్ధంగా వుంటుంది. వయస్సుతో భావము మారవచ్చును గాని శైలి, పలుకుబడిలో మార్పు అంతగ వుండదు. పెద్దన్న శైలి వ్రాతపాఠము. రాయలు శైలి వాచికపాఠము. శైలినిబట్టి చూస్తే ఆముక్తమాల్యదను పెద్దన్న వ్రాయలేదని చెప్పవచ్చును. ఎవరో వ్రాశారని అనుకోవడములో ఔచిత్యము కనబడదు.

కథను స్థూలముగ విశదపరిచి ఆముక్తమాల్యదలో లోపము అసలు కథకు ప్రాధాన్యము లేకపోవటం అని అవధానిగారు అన్నారు. ఇది గోదాదేవి శ్రీ రంగేశ్వరుల ప్రణయగాథ. కాని అసలు కథ దృశ్యాదృశ్యముగా వుంది. కాని ఉపాఖ్యానములు భామ చూచిన రాయలు సామర్థ్యము పల్లడిలవుతుంది. విస్తృతమైన వర్ణనలు — ఋతువర్ణన, రాజనీతి వర్ణనలవల్ల కథా గమనమునకు భంగం కలుగుతుంది. ఇవి అసలు కథను మరుగుపరస్తున్నవి. ప్రధాన కథ మరుగుపడిన లోపము ఈ కావ్యములో వుంది. కృష్ణదేవరాయలు వైష్ణవ మతాభిమాని, వైష్ణవమతి ప్రచారమునకు పురాణములలోని గాథలను సంగ్రహించి కూర్చినట్లు కనిపిస్తుంది అని అన్నారు.

ఇన్వాళ ఉదయం శ్రీ అవధాని ద్వితీయోపన్యాసములో కృష్ణదేవరాయలు ఆముక్తమాల్యదలో చేసిన రాజనీతివర్ణనను విశదపర్చి రాయలు చెప్పిన నీతికి విపత్తు కల్గినందున విజయనగర సామ్రాజ్యపతనము జరిగినట్లు చారిత్రికులు చెపుతున్నారని అన్నారు.

ఇంకా ఇల్లా చెప్పారు:-సర్వప్రబంధములలో శృంగార రసము వుంటుంది. మధుర, తీంబాయూరు రాజులకాలములో పచ్చిగ శృంగార రసమును వర్ణించినట్లు విమర్శకులు చెపుతారు. దుర్నీతి వున్నప్పుడు కావ్యము ఎంతో చక్కగ వున్నా పాఠకులకు అపకారము జరుగుతుంది. మన ప్రబంధములు కొన్ని చూస్తూవుంటే తుచ్ఛమైన కామమును వర్ణించారేమో అనిపిస్తుంది. రాయలు చేసిన శృంగార వర్ణన అందుకు భిన్నమైంది. ఆముక్తమాల్యదలో రెండు మూడు పద్యాలలో తప్ప అసభ్యవర్ణన కనబడదు. అదికూడ వాటి కాలప్రభావము అయివుండవచ్చును. మాయాలు కవులైతే గోదాదేవి విరహమునవర్ణించ బలసినప్పుడు శీతలోపచారములను వర్ణించి వుండేవారు. రాయలు గోదాదేవి విరహమును వర్ణించేటప్పుడు హృదయగతమైన అనురాగాన్ని వర్ణిస్తాడు. వర్ణన గోదాదేవి భక్తిని సూచిస్తుంది. ఆంధ్ర వాఙ్మయములో ఈ విధముగ వర్ణించిన కవి రాయలు తప్ప మరొకరు కనబడరు. కామము శాలక్షు తీరులు. ధర్మార్థ కామమోక్షములు. ఆముక్తమాల్యదలో కామమును వర్ణించారు.

ఇక ఉపాఖ్యానములు గురించి ఆలోచిద్దాం. విడిగా గమనిస్తే వానిని రచించిన విధానము అద్భుతము. కథా గమనమునకు ఆటంకమైనా వైష్ణవమత ప్రచారమునకు వానిని ప్రవేశపెట్టి వుంటారు. ఈవాడు మనము కథావళులని చెప్పేవి ప్రబంధాలలో పద్యరూపములో చాల కనిపిస్తవి. చిన్నకథలు రచించటములో మన పూర్వ కవులు మంచి నైపుణ్యమును ప్రదర్శించారు. మూలదారి, ఖాండిక్యుడు. కాళ్యపాలని ఉపాఖ్యానములే ఇందుకు తార్కాణము.

ఋతువర్ణన, కాలవర్ణన వచ్చినప్పుడు వాసిన పద్యాలు గమనిస్తే జ్యోతిషశాస్త్రములో రాయలవారికి పొందిత్యము వున్నట్లు కనిపిస్తుంది వివిధ విషయాలలో తమకు గల పాండిత్యమును రాయలు ఆముక్తమాల్యదలో కనబరచారు.

దివితాలూకాలో కలరా

బందరు, నవంబరు 24: దివి తాలూకా నిడుమాలు తదితర గ్రామాల్లో కలరా ఉన్నట్లు తెలిసింది. అక్కడకి పరిశోధకులను వెళ్ళి ఈ పట్టణం చూరుగా తిరిగివస్తున్న కూలీలందరికీ కలరా నిరోధకమందులను ఇస్తున్నారు.

సయిద్ రేవుకు మళ్లీ శత్రుసేనల రాక

(1వ పేజీ 1వ కాలం తరువాయి)

చాయి. ఈరేడియో ప్రజలకు ఆందోళన కలిగించే దుష్ప్రచారం చేస్తోందనీ, ఇందువల్ల ఈ ప్రదేశాలకు అవరోధం కల్పిస్తున్నారనీ బ్రిటన్ ఫ్రాన్సు సైనిక కమాండరు శ్రీ కీగ్ నెల్ ఈనెల 16 న ప్రకటించిన విషయం పాఠకులకు తెలిసినదే.

విదేశాలకు ఈజిప్టు జర్నలిస్టుల ప్రయాణం

బ్రిటన్, ఫ్రాన్సు, ఇజ్రాయిల్ దురాక్రమణ. సూయజ్ కాలువ సమస్య, ఆరబ్, ఇజ్రాయిల్ వివాదాలపై ఈజిప్టు ప్రభుత్వ విధానాలను తెలియజేసేందుకు వివిధ దేశాలకు ఈజిప్టు జర్నలిస్టులను, పత్రికా రాజకీయోద్యోగులను ఏభైమందిని పంపాలని ఈజిప్టు ప్రభుత్వం నిర్ణయించింది. వీరిలో కొంతమంది యూరపుకు బయలుదేరి వెళ్లారు. రేపు, మేల్లుండులలో రష్యా, అమెరికా, భారత దేశాలకు మరి కొంతమంది బయలుదేరుతున్నారు.

విదేశాలలోని ఈజిప్టు రాయబార కార్యాలయాలకు ఈ ప్రచారానికి అవసరమైన చిత్రాలు, ఫిల్ములు, కరపత్రాలు ఇదివరలోనే పంపారు.

రష్యన్ వలంటీర్లపై పునరాలోచన

ఈజిప్టులో దురాక్రమణ జారులను ఎదుర్కొనడానికి స్వచ్ఛంద సేవకులను పంపుతానన్న రష్యా ప్రకటనపై ఈజిప్టులో పునరాలోచన జరుగుతోంది. దురాక్రమణ జరిగే సమయంలో రష్యా పై ప్రకటన చేసింది. ఆ సమయంలో ఎవరివద్దనుండి ఏ సహాయం వచ్చినా తీసికొనే స్థితిలో ఈజిప్టు ఉంది. కాని పరిస్థితి క్రమంగా మారింది. ఇప్పటికి పోలియోటో సేవకులు ఈజిప్టులో ప్రవేశిస్తే రాగల పరిస్థితులను ఈజిప్టు ప్రజలు ఆలోచిస్తున్నారు ఈవిషయంలో హంగరీ పరిస్థితి ప్రభావం కొంత వరకూ కనబడుతోంది. బ్రిటన్, ఫ్రాన్సు, ఇజ్రాయిల్ సైన్యాలతోపాటు రష్యన్ సేవకులు కూడా వెళ్ళితే కాలా అనే ప్రశ్న బయలుదేరింది.

ఈజిప్టు హంగరీలకు భారత సహాయం

ఈజిప్టు, హంగరీలకు జాతీయగవర్నరు టన్నుల ఆహార పదార్థాలతో యింకో భారతి విమానం ఢిల్లీనుండి బయలుదేరింది. ఇదివరలో పదివేల పౌనుల ఆహార పదార్థాలతో ఒక విమానం వెళ్ళింది ఈరోజు బయలుదేరిన విమానంలో దుప్పట్లు, తువ్వాళ్లు, చాక్కాలు తేయాకు, కాఫీ, సబ్బులు మొదలైన వాటిని తీసుకు వెళ్లారు.

పెన్నకు వరద: ఆనకట్టపై 4 అడుగుల నీరు

నెల్లూరు, నవంబరు 25 పెన్నకు వరద వచ్చింది. ఆనకట్టపై 4 అడుగుల నీరున్నది.

వచ్చేనెల 20 న తెలంగాణా కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నిక

కార్యవర్గ నిర్ణయం: యువజన శిక్షణ శిబిర నిర్వహణ ఉపసంఘం ఏర్పాటు

హైదరాబాదు, నవంబరు 26. కొత్త అధ్యక్షుణ్ణి ఎన్నుకు నేందుకు హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్య సమావేశం డిసెంబరు 20 న ఇక్కడ జరుగుతుంది.

ప్రస్తుత అధ్యక్షుడు శ్రీ కె. వి. నరసింగరావు మంత్రి అయినారు. గవర్నరు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షపదవినుంచి అయన తప్పుకోవలసి వచ్చింది.

డిసెంబరు 20 న సర్వసభ్య సమావేశం జరగాలని ఇవాళ్ళ జరిగిన హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో నిర్ణయించారు. సమావేశానికి శ్రీ కె. వి. నరసింగరావు అధ్యక్షత వహించారు. వచ్చే ఎన్నికలు తతితర ముఖ్య విషయాలను కూడా సర్వసభ్య సమావేశం చర్చించుతుంది. అదేరోజు ఉదయం ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గ సమావేశం కూడా జరుగుతుంది.

డిసెంబరు 15 నుంచి 15 రోజులు జరిగే యువజన శిక్షణ శిబిరానికి అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు ఒక ఉపసంఘాన్ని నియమించారు. శ్రీయుతులు వి. కె. నాయక్, ఎస్. వెంకటస్వామి, వి. కిషన్‌లాల్, ముకుందాస్ ముల్కాపీ, వి. వి. గురుమూర్తిగారలు ఉపసంఘ కార్యులు. సేవాదళం ఉద్యోగి శ్రీ పి. వి. కృష్ణరావు, ప్రదేశ్ యువజన కాంగ్రెసు సమావేశకర్త శ్రీ శ. వెంకటరామారావుగారలు తమ పదవులను బట్టి ఉపసంఘ సభ్యులుగా వ్యవహరిస్తారు. శ్రీ ఎస్. వెంకటస్వామి ఉపసంఘానికి సమావేశకర్తగా పనిచేస్తారు.

స్కూల్ ఫైనల్ ధృవపత్రం నమూనా వారు

కర్నూలు, నవంబరు 25. విద్యార్థుల కృషి, వ్యక్తిత్వం తదితర మంచి అలవాట్లకు అధికప్రాముఖ్యం ఇవ్వడానికి వీలుగా కొత్త నమూనా స్కూల్ ఫైనల్ సర్టిఫికెట్ అమలులోకి తీసుకురావలసిందిగా ప్రభుత్వం ఆదేశించింది ఈసంవత్సరం పాలనపథకం నుంచి ఈ కొత్త సర్టిఫికెట్ అమలులోకి వస్తుంది.

నెల్లూరులో చౌకబియ్యం డిపో

నెల్లూరు, నవంబరు 25: ఈ పట్టణంలో 22 శేరీ చౌకబియ్యపుడిపో ఏర్పాటుచేసి బజారు ధరకన్న శేరీ 1 కి 0 1.0 తగ్గించి, ఒక్కొక్కరికి 2 శేర్లు వంతున అమ్మించుకున్నారు. తూడిలోకాలు కార్యదర్శి అవధానిగారు పెట్టారు.

ఈజిప్టు హంగరీలకు భారత సహాయం

ఈజిప్టు, హంగరీలకు జాతీయగవర్నరు టన్నుల ఆహార పదార్థాలతో యింకో భారతి విమానం ఢిల్లీనుండి బయలుదేరింది. ఇదివరలో పదివేల పౌనుల ఆహార పదార్థాలతో ఒక విమానం వెళ్ళింది ఈరోజు బయలుదేరిన విమానంలో దుప్పట్లు, తువ్వాళ్లు, చాక్కాలు తేయాకు, కాఫీ, సబ్బులు మొదలైన వాటిని తీసుకు వెళ్లారు.



అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనము
ఆంధ్ర ప్రదేశ్ - హైదరాబాద్
1-1-57 నుంచి 10-2-57 వరకు
ఇండియాలో బ్రహ్మాండమైన నకలార్థ సాధక ప్రదర్శనము
మాన్యుఫాక్చరర్లకు, పారిశ్రామిక వేత్తలకు, తమ సామగ్రి విక్రయమునకు, ప్రకటనకు మహత్తరమైన అవకాశము.
*
ప్రాస్పెక్టసుకు, ఇతర వివరాలకు వ్రాయండి:
ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్
ముకరంజాహి రోడ్డు, ఆంధ్ర ప్రదేశ్ - హైదరాబాద్
టెలిఫోన్: 4553 Telegram: EXHIBITION.

Iris Inks for ALL PENS IN FIVE COLOURS
ఐరిస్ సిరాలు
ఫౌంటెన్ కలాలకు చాలా మంచివి.
తయారు చేయువారు:
Research Chemical Laboratories,
Madras-4, Bangalore-3, New Delhi-1.
RECHLAB'S Iris INK

78 సంవత్సరాల క్రిందటి ప్రసిద్ధిగాంచినది. అంతరు శెమిస్టులవర్యుని అంగట్లోని కారణము
బాట్లీవాలా ఎగ్ఖిస్ట్ ప్రైవేట్
మాత్రలు.
చలిజ్వరము ఇతరజ్వరములకు
అన్ని జ్వరములకు
Sole Manufacturer: Dr H L BATLIWALLA SONS & CO. LTD.
Batliwalla Building, 93 B Portuguese Church Street,
Tele: Add "CAWASHABAD" Dadar, Bombay-28.

నాలో ప్రేమ పొంగిపోతోంది
నవ్వుతూ వంటిస్థితో ఆనందంగానున్న వ్యక్తిని. నాకు మా అమ్మయిందంటే ప్రేమ అపారము. ఆమె శిరిసైనది. ఆమె నాకు శుద్ధమైన, పుష్టికరమగు, సాంప్రదాయకమైన "గ్లేక్సో"ను ఇస్తూవున్నది. ఎమకలను వండను దృఢపర్చుటకు విటమిన్ డి యున్న, శక్తివర్ధకి బరక్స్, దీనిలో చేర్చబడినది. నేను చక్కగా చిత్రస్తూవుంటాను . . . నా అందపు ప్రేమికి హెచ్చుతుంటుంది. నేను రోజంతా ఆనందంగా వుంటూ వుంటాను — ఆశ్చర్యకరంగా.
నేను గ్లేక్సోను సిఫారసు చేయుచున్నాను
Glaxo
ఇది పసిబిడ్డలకు శుద్ధమైన పోషణ-ఆహారము
SUNSHINE Glaxo
GLAXO BONNIE BABIES
గ్లేక్సో లేబరేటరీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్. బొంబాయి • కలకత్తా • మద్రాసు • న్యూఢిల్లీ

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd, by S Radha Krishna, at The Andhra Patrika Press, No. 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad.